





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :121 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 5 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :121 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 5 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి మేం చేసిన మంచిని చూడాలి

- విజయవాడలో లోకేశ్ ప్రెస్ మీట్
- తమది ప్రజా ప్రభుత్వమని స్పష్టీకరణ
- ఇచ్చిన హామీలే కాకుండా, హామీ ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నామని వెల్లడి
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎవరూ అడగకుండానే అమలు చేస్తున్నామని వివరణ




పెన్ పవర్ డెస్క్:విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన అనంతరం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను పద్ధతి ప్రకారం నెరవేరస్తున్నామని స్పష్టం చేశారు. హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఎవరూ అడగకుండానే ఇంటర్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గౌరవ పులివెందుల ఎమ్మెల్యే గారు గాలిలో కాకుండా రోడ్డుపైకి వచ్చి తాము చేస్తున్న మంచి పనులను చూడవచ్చని లోకేశ్ పేర్కొన్నారు. "జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసుకోవడంలో తప్పులేదు. ఇప్పుడు రోడ్లు కూడా మంచివి వేశాం, ఆయన నిర్భయంగా రోడ్లపైకి రావచ్చు. ఇంకా మేం చేయాల్సి చాలా ఉంది, అన్నీ చేస్తాం. జగన్ వచ్చి మేం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నాం. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నాం. గత ప్రభుత్వ తప్పుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. రూ.4 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నాం. గత ప్రభుత్వం మూసివేసిన అన్నక్యాంటీన్లు తెరిచాం. ఉచిత గ్యాస్ పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నాం" అని వివరించారు.

### చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?



- 'ఎక్స్' వేదికగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ సీఎం
- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? అంటూ మండిపాటు
- మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? అంటూ జగన్ ఆగ్రహం
- 'తల్లికి వందనం' పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్న వైసీపీ అధినేత

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా

వివరాలు 2లో..

### అదానీతో జగన్ ఒప్పందం ఏపీకి చాలా లాభం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీకి చెంది అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాలో అవినీతి ఆరోపణలు రావడం ఏపీలో దుమారం రేపిన సంగతి తెలిసిందే. అదానీ స్కాంలో మాజీ సీఎం జగన్ ప్రమేయం ఉందంటూ అధికార కూటమి నేతలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అవినీతి జరిగిందంటూ కూటమి నేతలు ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే... అదానీతో జగన్ చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఏపీకి చాలా లాభమని సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.ఆదానీతో గత ప్రభుత్వం చాలా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుందని..

వివరాలు 2లో..

### గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు పవన్ వస్తుండడంతో భారీ ఏర్పాట్లు



- రాజమండ్రిలో నేడు గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఫంక్షన్
- ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఏర్పాట్లను పరిశీలించిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా, స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న గేమ్ చేంజర్ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నేడు రాజమండ్రిలో గ్రాండ్ నిర్వహించనున్నారు. ఈ వేడుకకు ఏపీ డిప్యూటీ సీ ఎం పవన్ కల్యాణ్ ముఖ్య

## బీజేపీ, కాంగ్రెస్‌లపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

- పంజాబ్‌లో హామీలు నెరవేర్చలేదంటూ కేజ్రీవాల్ నివాసం ఎదుట మహిళల ధర్నా
- బీజేపీ, కాంగ్రెస్ కావాలని తమపై దాడి చేస్తున్నాయని కేజ్రీవాల్ ఆగ్రహం
- ఢిల్లీలో రెండు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని ఆరోపణ
- తమపై ఉమ్మడిగా పోటీ చేస్తున్నామని బీజేపీ, కాంగ్రెస్ ప్రకటన చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే బీజేపీ 29 మందితో తొలి జాబితాను విడుదల చేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను

వివరాలు 2లో..

## ఆ మూడు తేదీల్లోనే శ్రీవారిని దర్శించుకోవాలని అనుకోవద్దు

- తిరుమలలో జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
- 10, 11, 12 తేదీల్లోనే దర్శించుకోవాలని అనుకోవద్దన్న బీఆర్ నాయుడు
- ఈ నెల 19 వరకు ఎప్పుడైనా దర్శించుకోవచ్చని సూచన



పెన్ పవర్ డెస్క్:త్వరలో తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న నేపథ్యంలో, భక్తులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కీలక విజ్ఞప్తి చేశారు. జనవరి 10 నుంచి 19 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయని... జనవరి 10, 11, 12 తేదీల్లోనే స్వామివారిని దర్శించుకోవాలని అనుకోకండి అని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

### తమిళనాడులో ఘోర ప్రమాదం... బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- మంటల్లో చిక్కుకుని ఆరుగురు దుర్మరణం
- శనివారం తెల్లవారుజామున ప్రమాదం
- సాతూర్ కర్మాగారంలో భారీగా ఎగిసిపడిన మంటలు



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ పేలుడులో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది కార్మికులు గాయపడ్డారు. విరుదు నగర్ జిల్లాలోని

వివరాలు 2లో..

## చంద్రబాబు, లోకేశ్ బాధ్యత కలిగిన వారు కాబట్టి అలాంటి పనులు చేయలేదు



- ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- పాయకాపురం జూనియర్ కాలేజీలో కార్యక్రమానికి లోకేశ్, సత్యకుమార్ హాజరు
- గతంలో దైవాంశ సంభూతుల్లా పేర్లు పెట్టుకున్నారని సత్యకుమార్ విమర్శలు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా విద్యార్థులంతా మెరుగైన ఫలితాలు సాధించి స్వర్ణాంధ్రప్రదేశ్ లో

వివరాలు 2లో..

## ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం... ఆధారాలతో రావాలి

- ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని వెల్లడి
- మధ్యలో 2 నుంచి 3 గంటల వరకు బ్రేక్!
- ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ



పెన్ పవర్ డెస్క్:అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం హైదరాబాద్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ఉన్న బుద్ధ భవన్‌లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఆ తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు.అయితే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని సూచించారు. ఈ విషయంలో అనుమానాలు ఉంటే హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. 040-29565758, 040-29560596 నెంబర్లకు ఫోన్ చేసి కూడా అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రాధాన్యతా క్రమంలో

వివరాలు 2లో..

### వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే... తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి



- మాట్లాడటం, రాయడం ద్వారా భాషను పరిరక్షించుకోగలమన్న కిషన్ రెడ్డి
- తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్న కేంద్రమంత్రి
- కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని అమలు చేయాలని సూచన

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉందని, 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయని, మనకు తెలియ కుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని



### విశాఖ సాగర తీరంలో సాహస విన్యాసాలు.. అట్టహాసంగా 'నేవీ డే'

- విశాఖలో నేవీ డే వేడుకలు... కుటుంబ సమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- భారత నేవీ విన్యాసాలకు వేదికగా విశాఖ ఆర్కే బీచ్
- ముఖ్య అతిథిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- నేవీ విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, భువనేశ్వర్, దేవాన్ష్

వివరాలు 2లో..

విశాఖ తీరం భారత నేవీ విన్యాసాలకు వేదికగా నిలిచింది. ఇక్కడి ఆర్కే బీచ్ లో ఏర్పాటు చేసిన నేవీ డే వేడుకలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా



## ఎడిటర్ వ్యూ

# డాలర్ డ్రీమ్స్ కు కష్టాలు...

అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది. ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది. ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు. ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్  అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు. వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు. విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు. ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ స్రవంతిని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.

# చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?

- మొదటి పేజీ తరువాయి

టేక్ ఇట్ గ్రాంటెడ్‌గా తీసుకుంటారా? లక్షలమంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా? అంటూ జగన్ ట్వీట్ చేశారు.

"అధికారంలోకి వస్తే 'తల్లికి వందనం' అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే అంతకుముందు మేం ఇస్తున్న 'అమ్మ ఒడి' పథకాన్ని సైతం ఆపేశారు. వరుసగా కేబినెట్ సమావేశాలు జరుగుతున్నాయి కానీ, తల్లికి వందనం పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్టంగా చెప్పలేదు. తీరా ఈ ఏడాదికి ఇవ్వమని కేబినెట్లో తేల్చిచెప్పేశారు. ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా? ఇంతకన్నా పచ్చి దగా ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారూ... ఎన్నికల వేళ మీరు, మీ కూటమి నాయకులు రాష్ట్రంలోని ప్రతిచోటా 'తల్లికి వందనం'పై చేసిన ప్రచారం అంతా ఇంతాకాదు. ఇంటింటికీ తిరిగి కనిపించిన ప్రతి పిల్లాడినీ పట్టుకుని నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు అన్నారు. ఇద్దరుంటే రూ.30వేలు ఇస్తామని, అదే ముగ్గురు ఉంటే రూ.45వేలు ఇస్తామన్నారు. నలుగురు ఉంటే రూ.60వేలు అన్నారు. ప్రజలకు మీరుచేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయి. వైసీపీ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, దాదాపు 84 లక్షల మంది పిల్లలకు, రూ.26,067 కోట్లను మేము అందించి, అత్యంత విజయవంతంగా అమలుచేసిన అమ్మ ఒడిని ఆపేసినా, మీరు ఇస్తామన్న పథకం వస్తుందేమోనని బడికి వెళ్లే ఆ పిల్లలు, వారి తల్లులు ఈ 7-8నెలలుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. చివరకు వారి ఆశలపై నీళ్లు జల్లి, ఈ ఏడాది ఇవ్వమని నిస్సిగ్గుగా చెప్తున్నారు. ప్రజలకు ఒక మాట ఇచ్చి, దాన్ని నమ్మించి, వారి ద్వారా అధికారాన్ని తీసుకుని, ఇప్పుడు ఇవ్వలేమంటూ ఎలాంటి సంకోచంలేకుండా చెప్తున్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయింది.

ఇక 'రైతు భరోసా' తీరు కూడా అలానే ఉంది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా ఇవ్వకుండా గడిపేశారు. అదిగో, ఇదిగో అంటూ లీకులు ఇస్తున్నారు కాని, ఇప్పటివరకూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కపైసా ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన ఆ ఏడాదే 2019 అక్టోబరులో ప్రారంభమై, అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం రూ.13,500 చొప్పున 53.58 లక్షల రైతుల చేతిలో, రూ.34,378కోట్లు మేము పెట్టాం. కేంద్రం ఇచ్చేది కాకుండా మీరు ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయిందీ, రబీకూడా అయిపోయింది. ఒక్కపైసా ఇవ్వలేదు. ఇన్ని కేబినెట్ మీటింగ్‌లు పెట్టుకున్నా%ా% ఎప్పుడు ఇస్తారో చెప్పడంలేదు. ఇది రైతులను నిలువెల్లా మోసం చేయడం కాదా? రైతులకు పెట్టుబడి సహాయం లేదు, కనీస మద్దతు ధరా అందడంలేదు. ఉన్న ఉచిత పంటలబీమాను రద్దుచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. సంక్షోభంలో ఎవరైనా రైతులు దురదృష్టవశాత్తూ ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడంలేదుకదా, కనీసం పరామర్శకు కూడా నోచుకోవడం లేదు. ప్రతి పిల్లాడికి రూ.15వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే, అంతమందికీ అన్న తల్లికి వందనం అయినా మోసమే, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20వేలు ఇస్తామన్నదీ మోసమే, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ రూ.18వేలు అయినా

మోసమే, నిరుద్యోగభృతి కింద ప్రతి పిల్లాడికీ రూ.36వేలు అయినా మోసమే. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అక్కకూ రూ.48వేలు అయినా మోసమే, ఇంటింటికీ సేవలు అందిస్తూ మంచికి అర్థం చెప్పిన వాలంటీర్లకూ మీరు చేసింది మోసమే. ఈ మోసాలు అన్నింటికీ తోడు, మీ పాలనలో ప్రజలపై ఛార్జీలతో బాదుడే బాదుడు కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ స్కాంలే. ఇసుకను వదలడంలేదు, మద్యాన్ని వదలడంలేదు.

చంద్రబాబుగారూ... రోజులు గడుస్తున్నకొద్దీ, మీరు చేస్తున్న మోసాలు ఒక్కొక్కటీ బయటకు వస్తూనే ఉన్నాయి. ఇవి ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తున్నాయి. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, వారి గొంతుకై నిలుస్తుంది. ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం వారి తరపున నిలబడుతుంది" అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విశాఖ సాగర తీరంలో సాహస విన్యాసాలు..
# అట్టహాసంగా 'నేవీ డే'

- మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేవీ విన్యాసాల నేపథ్యంలో ఆర్కే బీచ్ పరిసరాల్లో ప్రైవేటు డ్రోన్లపై నిషేధం విధించారు. ఈ విన్యాసాల్లో వివిధ రకాల యుద్ధ నౌకలు, అత్యాధునిక వ్యవస్థలతో కూడిన లాంగ్ రేంజి యాంటీ సబ్ మెరైన్ వార్ ఫేర్ ఎయిర్ క్రాఫ్ట్ పీ8ఐ, నేవీ డోర్నియర్ విమానాలు, హాక్ జెట్ విమానాలు, సీకింగ్ హెలికాప్టర్లు, ఏఎల్ హెచ్ హెలికాప్టర్లు పాల్గొన్నాయి. హెలికాప్టర్లు రకరకాలు ఆకృతుల్లో చేపట్టిన విన్యాసాలు అందరినీ అలరించాయి. చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్ ఆ విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో నేవీ బ్యాండ్ బీటింగ్ రిట్రీట్ కూడా ప్రదర్శించింది. ఇక, చీకటి పడ్డాక సముద్ర తీరానికి దగ్గరగా వచ్చిన యుద్ధ నౌకలు విద్యుత్ దీప కాంతులతో జిగేల్మన్నాయి. ఆ నౌకలను లైటింగ్ తో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.

## చంద్రబాబు, లోకేశ్ బాధ్యత కలిగిన వారు కాబట్టి అలాంటి పనులు చేయలేదు

- మొదటి పేజీ తరువాయి

భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

"ప్రభుత్వ విద్యకు మళ్లీ పూర్వవైభవం తెచ్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. జూనియర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజన పథకం మొదటిసారిగా అమలుగా చేసున్నది ఏపీలో మాత్రమే. ఇందుకోసం ప్రభుత్వం రూ.90 కోట్లు ఖర్చు చేస్తోంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషిచేస్తున్నాం. మార్కెట్లో గుడ్ల రేటు తగ్గినా, వీళ్లు (వైసీపీ) రేటు తగ్గించకుండా గతంలో ఎంతో అవినీతికి పాల్పడ్డారు. గుడ్లపై కూడా స్టాంపు వేసుకున్నారు. వారి పేర్లతో దీవెనలు, కానుకలని పేర్లు పెట్టుకున్నారు. వారి సొంత ఖజానానుంచి ఏమైనా ఇచ్చారా? ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ వారి పేర్లు పెట్టుకున్నారా? బాధ్యత కలిగిన వారు కనుక ఆ పనులు చేయలేదు. తల్లిదండ్రులు, గురువు, దేవుడికి మాత్రమే దీవెనలు ఇచ్చే అర్హతలు ఉన్నాయి. తాము దైవాంశ సంభూతులమని ఎవరన్నా అనుకుంటే వారిని దూరంగా ఉంచండి. అటువంటి వ్యక్తులు, శక్తులను దూరంగా పెట్టండి. రాష్ట్రంలో యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ సెన్సస్ చేస్తున్నారు. మీ గురించి ఆలోచించే డైనమిక్ మంత్రి (నారా లోకేశ్) ఉన్నారు. నైపుణ్య శిక్షణ ఇచ్చి, రాబోయే రోజుల్లో మీ కాళ్లపై మీరే నిలబడేలా కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానం రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తుంది. ఇప్పుడు మనం నాలెడ్జి ప్రాక్టీషనర్స్ గా ఉన్నాం, నాలెడ్జి ప్రొడ్యూసర్స్ గా లేము. రాబోయే రోజుల్లో ప్రొడ్యూసర్స్ గా తయారు కావాల్సి ఉంది. గూగుల్, యాపిల్ వంటి సంస్థలు ఇక్కడే ఏర్పాటవుతాయి" అని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.

ఇక, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో 34 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ కార్డుల్లో పొందుపరుస్తున్నామని సత్యకుమార్ తెలిపారు. పిల్లలు ఎనీమియా బారిన పడకుండా ఆర్ కె ఎస్ కె కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు.

**లోకేశ్ ను చూసి నేర్చుకోవాలి: ఎంపీ కేశినేని చిన్ని**

ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి నివసించే ప్రాంతంలో మధ్యాహ్న భోజన ప్రారంభించడం హర్షణీయం అన్నారు.

"స్వర్గీయ ఎన్టీఆర్ నాడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు... ఇవాళ ఆయన మనవడు లోకేశ్ ఇంటర్ విద్యార్థులకు ప్రారంభించడం ఆనందంగా ఉంది. విద్యాశాఖలో అనూహ్య మార్పులు తెస్తున్న లోకేశ్ కు అభినందనలు. ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలనే సూత్రాన్ని విద్యార్థులంతా లోకేశ్ ను చూసి నేర్చుకోవాలి. ఆయన అమెరికా వెళ్లి గూగుల్, టెస్లా వంటి కంపెనీల చుట్టూ తిరిగారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు" అని కొనియాడారు.

## బీజేపీ, కాంగ్రెస్‌లపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

నెరవేర్చడం లేదంటూ పలువురు మహిళలు ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసం వద్ద నిరసనకు దిగారు. ఈ నిరసనపై కేజ్రీవాల్ స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కావాలని తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు ఢిల్లీలో కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. తన ఇంటి ఎదుట ఆందోళనకు దిగిన మహిళలు ఆ రెండు పార్టీలకు చెందిన వారేనని ఆరోపించారు. ఆ మహిళలు పంజాబ్ నుంచి రాలేదన్నారు. పంజాబ్‌లో తమకే మద్దతు ఉందన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీపై పోటీ చేస్తున్నామని బీజేపీ, కాంగ్రెస్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు పవన్ వస్తుండడంతో భారీ ఏర్పాట్లు

- మొదటి పేజీ తరువాయి

అతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినిమా వాళ్లు, రాజకీయ నేతలు హాజరవుతున్నారు కాబట్టి ఇదొక ముఖ్యమైన ఈవెంట్ అని తెలిపారు. డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమానికి వస్తుండడంతో... జిల్లా కలెక్టర్, ఎస్పీ సూక్ష్మస్థాయి నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. గేమ్ చేంజర్ ఈవెంట్ కోసం మంచి ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారని, ఇది చాలా పెద్ద ప్రదేశమని, పైగా నేషనల్ హైవేకి ఆనుకుని ఉందని మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు. ఇక్కడ ఎంతమందితో అయినా సభ నిర్వహించవచ్చని, రవాణా కూడా సులభం అవుతుందని తెలిపారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్రహ్మాండమైన క్రేజ్ ఉన్న నాయకుడు. మరోవైపు గ్లోబల్ స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్... వీళ్లిద్దరూ వస్తున్నప్పుడు అభిమానులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, అందరి భద్రత ఏర్పాట్లకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ అంశంపై కలెక్టర్, ఎస్పీ ప్రత్యేకమైన దృష్టి పెట్టారు. ఓవైపు భద్రత, మరోవైపు కార్యక్రమం బాగా జరిగిందన్న భావన కలిగించడం... ఈ దిశగా మేం చర్యలు తీసుకుంటున్నాం. టైమ్ కూడా మరీ పొడిగించడం కాకుండా... ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 6 గంటల నుంచి 8 వరకు నిర్వహిస్తామని నిర్మాత నిన్న నాకు చెప్పారు. సమయం కుదించడం వల్ల, ఈ సభకు వచ్చినవాళ్లు తమ ఇళ్లకు సకాలంలో చేరుకునేందుకు వీలవుతుంది. మొత్తమ్మీద ఈ సభ గ్రాండ్ సక్సెస్ అవుతుందని ఆకాంక్షిస్తున్నాం" అని మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.

## అదానీతో జగన్ ఒప్పందం ఏపీకి చాలా లాభం

- మొదటి పేజీ తరువాయి

దీని వల్ల ఏపీకి చాలా లాభమని సీఎం చంద్రబాబు అన్నారు. అదానీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని అన్నారు. ఈమేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇదిలా ఉండగా.. సీఎం చంద్రబాబు జగన్ పై దుష్ప్రచారం చేశారని.. జాతీయ మీడియాలో వచ్చిన కథనాలే ఇందుకు నిదర్శనం వైసీపీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.

## తమిళనాడులో ఘోర ప్రమాదం... బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- మొదటి పేజీ తరువాయి

సాతూర్ గ్రామంలో చోటుచేసుకుంది ఘోర ప్రమాదం. పేలుడు తీవ్రతకు కార్మికుల శరీరాలు ఛిద్రమయ్యాయని, భారీ శబ్దంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయని స్థానికులు తెలిపారు. వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఫైర్ సిబ్బంది రెండు ఫైరింజన్లతో గంటల తరబడి శ్రమించి మంటలు ఆర్పివేశారు. మంటల్లో చిక్కుకున్న పలువురు కార్మికులను కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై స్థానికుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమేంటనే విషయం ఇంకా తెలియరాలేదని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు కోలుకున్నాక పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు చెబుతున్నారు.

## ఆ మూడు తేదీల్లోనే శ్రీవారిని దర్శించుకోవాలని అనుకోవద్దు

- మొదటి పేజీ తరువాయి

టోకెన్లు తీసుకోవాలన్న ఆత్రుతలో తోసుకోవద్దని సూచించారు. 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని, ఈ నెల 19 లోపు ఎప్పుడైనా శ్రీవారిని దర్శించుకోవచ్చని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ చేయనున్న కేంద్రాల్లో ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని, ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేపడుతున్నానని వివరించారు. టీటీడీ ఈవో శ్యామలరావుతో ఏర్పాట్లపై చర్చించానని వెల్లడించారు. సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. సామాన్య భక్తులకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నామని, వీఐపీలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడంలేదని తెలిపారు.

## ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం... ఆధారాలతో రావాలి

- మొదటి పేజీ తరువాయి

సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

మరోవైపు, మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ఇక్కడ వంద అడుగుల రోడ్డును అనుకొని 5 అంతస్తుల బిల్డింగ్ అక్రమంగా నిర్మిస్తున్నట్లు హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అక్కడకు వెళ్లి పరిశీలించాక అక్రమ కట్టడమని తేలిందని వివరించారు. ఇది అక్రమ కట్టడమని హైకోర్టు కూడా నిర్ధారించిందని, కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ భవనాన్ని నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు పరిశీలించాక చర్యలు తీసుకుంటామన్నారు.

### వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే...
## తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి

- మొదటి పేజీ తరువాయి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కొనసాగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమన్నారు. పిల్లలతో నిత్యం బాలసాహిత్యం చదివించాలన్నారు. తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్నారు. తెలుగు భాషను బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలన్నారు. పాలన, అధికార వ్యవహారాలు తెలుగు భాషలో జరగాలని సూచించారు. ప్రాథమికస్థాయి వరకు విద్య కూడా తెలుగులో ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రాంతీయ భాషల పరిరక్షణకు పెద్దల సహకారం అవసరమన్నారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలని, కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులోనే ఉండాలన్నారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాలు రోజురోజుకు పెరుగుతున్నట్లు చెప్పారు. కథలు, వ్యాసాలు ఆడియోల రూపంలో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు భాషను డిజిటల్ విభాగంలోనూ క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగం పరంగానూ మాతృభాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలన్నారు.

## హెల్త్ అండ్ డిజేబుల్డ్

# ఫించన్ దారులు ధృవపత్రాల పున పరిశీలన.

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్.**





**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో లబ్ధి పొందుతున్న హెల్త్ అండ్ డిజేబుల్డ్ ఫించన్ దారుల ధృవపత్రాల పున పరిశీలనను ఈ నెల ఆరవ తేదీ నుండి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ వైద్య బృందాలను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ విసి హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,ముందుగా లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.పున పరిశీలనకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కె.జి.హెచ్ నుండి ఇద్దరు ప్రత్యేక వైద్య నిపుణులు,స్థానిక మెడికల్ అధికారి,ఒక డిజిటల్ సహాయకులు బృందం నోటీసులు అందుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు ఆ సమయానికి అందుబాటులో ఉండి వైద్య బృందానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో 76 మంది మాత్రమె హెల్త్ అండ్ డిజేబుల్డ్ ఫించను దారులు ఉన్నందున నాలుగు రోజులలో పున పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఎ పిడి వి.మురళి,డిపిఓ లవ రాజు,డివిజినల్ పిఎస్ కుమార్,జిజిహెచ్ మెడికల్ పర్యవేక్షకులు డా.విశ్వామిత్ర, డిఎంహెచ్ఓ డా.జమాల్ భాష, పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ డి. దీనబంధు,తదితరులు వర్చువల్ విధానంలో జిల్లా పరిషత్ సిఇఓ,పాడేరు ద,విశాఖపట్నం డిసి.హెచ్.ఎస్ లు డా.కృష్ణార రావు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# వయసుకు తగిన బరువు,ఎత్తు ఉండాలి



● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 4 :**అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండాలని,లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సీడీపీఓలను హెచ్చరించారు. ప్రతి కేంద్రంలో శత శాతం పిల్లలు హాజరు ఉండాలని, భోజనం సమయానికి కాకుండా నిర్ధిష్ట సమయానికే పిల్లలు కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి పిల్లాడ్ని తమ స్వంత పిల్లలు మాదిరిగా చూసుకోవాలని, పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. మీరిచ్చే నాణ్యమైన ఆహారం వలన వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండాల్సి ఉన్నప్పటికీ కొందరి పిల్లలు ఆ విధంగా లేకపోవడంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా పిల్లల బరువు, ఎత్తు, ఇతర కొలతలు తీసుకోవాలని, తక్కువగా ఉంటే సంబంధిత సీడీపీఓలే బాధ్యత వహించాలని అన్నారు. కొలతల నమోదు ఖచ్చితత్వం ఉండాలని, తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. నులి పురుగుల సమస్య ఉన్న పిల్లల్లో ఎదుగుదల ఉండదని, కావున ఏడాది దాటిన పిల్లలకు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా ఆకుకూరలు, రాగులు, జొన్నలు వంటి వాటిని ఆహారంలో తీసుకునేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్ర వాతావరణంలో ఉండాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఉండాలని, తాగునీటిని, మరుగుదొడ్లను వినియోగించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా ఉండరాదని, సీడీపీఓలు అంగన్వాడీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి స్వయంగా పరిశీలించాలని అన్నారు. బాగా పనిచేసిన అంగన్వాడీ వర్కర్ల పేర్లను గణతంత్ర దినోత్సవ అవార్డులకు ప్రతిపాదించాలని ఐసీడీఎస్ పీఓను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా తగిన చర్యలు

చేపట్టాలని, వధూవరుల తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని డీసీపీఓను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ,మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన కమిటీలు ఏర్పాటుకావాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ పరిధిలోని 18 ఏళ్లలోపు వయసు గల అమ్మాయిల ఇళ్లకు వెళ్లి బాల్య వివాహాలు చేయమని తల్లి తండ్రుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు నిర్మూలన, 1098పై పోస్టర్లు అతికించడం, కళాజాతల ద్వారా ప్రదర్శనలు, వాల్ పెయింటింగ్స్, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఐసీడీఎస్ పథక సంచాలకులు టి.కనకమహాలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహన్ రావు, జిల్లా శిశు సంరక్షణ అధికారి సత్యనారాయణ, టాటా విజయవాహిని ట్రస్ట్ సుబ్రహ్మణ్యం, సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మారిటైం గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్

**ఇండియన్ నేవీ సహకారంతోనే సాధ్యం**

**హుద్‌హుద్ సమయంలో నేవీ చొరవ మర్చి పోలేను**

**ఆపరేషనల్ డెమోలో సీఎం చంద్రబాబు పిలుపు**














**స్టాఫ్ రిపోర్టర్ పైన్ పవర్, విశాఖపట్నం, జనవరి 04** :దేశానికి రక్షణతో పాటు విపత్తు సమయంలో కూడా నావికాదళం అద్భుతంగా పని చేసి ప్ర జల ప్రాణాలు కాపాడుతోందని.. తుఫాన్లు, వర దలు, ఆపద సమయంలో అందరికంటే ముం దుండేది నావికా దళమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశానికి అతి ముఖ్యమైన నావల్ హెడ్ క్వార్టర్‌గా విశా ఖపట్నం తయారవ్వడం సంతోషంగా ఉందన్నా రు. భారతదేశ సముద్ర సరిహద్దును రక్షించడం కోసం 1947 విశాఖలో నేవల్ స్థావరానికి పునా ది పడిందని, అధికారికంగా తూర్పు నౌకాదళం 1983లో ఏర్పాటైందన్నారు. చిన్న నేవల్ బేస్‌గా ఉన్న తూర్పు నౌకాదళం కమాండ్ నేడు మహో న్నతంగా ఎదిగిందన్నారు. శనివారం విశాఖప ట్నంలోని ఆర్కే బీచ్‌లో జరిగిన నేవీ ఆపరేషనల్ డెమోకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నేవీ విన్యాసాలను సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ బాబు తో కలిసి తిలకించారు. అనంతరం సీ.ఎం ప్రసం గించారు. 'మదిని మైమరపించేలా నేవీ బృందం అద్భుత విన్యాసాలను చేసి చూపించింది. వారి ధైర్యానికి, సామర్థ్యానికి, కఠోర దీక్షకు సెల్యూట్ చేస్తున్నా. నేవీ డే ఒడిశాలో జరిగినా విశాఖలో మళ్లీ డెమో నిర్వహించాలని వైస్ అడ్మిరల్ నిర్ణ యించడం చాలా సంతోషకరం. ఎంత క్రమశి క్షణ, కఠోర శ్రమ ఉంటేనే ఈ డెమో నిర్వహించ డం సాధ్యం అవుతుంది. 1971లో భారత్-పాకి స్థాన్ మధ్య జరిగిన యుద్ధంలో విశాఖపట్నం నేవల్ కమాండ్ చాలా కీలకంగా పని చేసింది. పాకిస్తాన్ సబ్ మెరైన్ ఘాజీని ధ్వంసం చేసింది మన విశాఖ తూర్పు నౌకాదళమే. ఆ యుద్ధంలో ఇండియా గెలిచి చరిత్రలో నిలిచింది. కలకత్తా నుంచి చెన్నై వరకు కోస్టల్ ప్రాంతం ఉన్నా విశా ఖ నావికా దళానికి ప్రత్యేకత ఉంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. హుద్‌హుద్ సమయంలో నేవీ చొరవ మర్చిపోలేను 2014లో వచ్చిన హుద్‌హుద్ సమయంలో నేను 10 రోజుల పాటు ఇక్కడే ఉన్నా. ఆ సమయంలో నేవీ చూపిన చొరవ నా జీవితంలో మరచిపోలేను. తుఫాన్ సమయంలో మత్స్యకారుల ప్రాణాలు కూడా కాపాడుతున్నారు. దేశ రక్షణ ఎంత ముఖ్యమో ఆర్థికంగా ముందుకెళ్లడం కూడా అంతే ముఖ్యం. దీనికి నావికాదళం కూడా పని చేస్తోంది. తూర్పు కోస్ట్‌లో ఉన్న అనేక పోర్టుల ను పరిరక్షించే బాధ్యత నావికా దళం తీసుకుం ది. తూర్పు నౌకాదళం మన దగ్గర ఉండటం అదృష్టంగా భావిస్తున్నా. ఎన్నిసార్లు విశాఖ వచ్చినా మీరు చూపించే అభిమానం నా జీవితంలో మర్చిపోలేను. విశాఖ అంటేనే ప్రశాంతత. ఇక్కడి ప్రజలు అంటేనే మంచితనం, నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరు' అని సీఎం కొనియాడారు. పర్యాటక రాజధానిగా విశాఖ మన దేశానికి ముంబై ఎలా ఆర్థిక రాజధానో.. ఏపీకి మన విశాఖపట్నం కూడా ఆర్థిక రాజధాని. రాబోయే రోజుల్లో విశాఖ మేటైన నగరంగా తయారవుతుంది. పర్యాటక రాజధానిగా విశాఖను మార్చుతాం. పోర్టులు ఉన్నాయి, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. అతిపెద్దదైన గంగవరం పోర్టు ఉంది. మరో ఏడాదిలో భోగాపురం విమానాశ్రయం పూర్తవు తుంది. మెట్రోరైల్ పనులు కూడా త్వరలో ప్రా రంభిస్తాం. రాష్ట్రాన్ని మారిటైం గేట్‌వేగా తయా రు చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖలో పెట్టేం దుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చు కుంది. టీసీఎస్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఇంకా మరికొన్ని ఐటీ కంపెలు తమ సంస్థలను నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ నెల 8న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్‌కు శంకుస్థాన చేస్తారు. గ్రీన్ హైడ్రోజన్ మొదటి ప్రాజెక్టు కింద ఎన్టీపీసీ-ఏపీజెన్‌కో జాయింట్ వెంచర్ వేస్తున్నాయి. దీనికి కూడా ప్రధాని శంకు స్థాపన చేస్తారు. గోదావరి నీళ్లు ఈ ఏడాది అన కాపల్లికి, వచ్చే ఏడాది విశాఖపట్నానికి తీసు కొస్తాం.' అని స్పష్టం చేశారు. నాలెడ్జ్ సిటీగా విశాఖ,విశాఖపట్నాన్ని నాలెడ్జ్ సిటీగా తయారు చేసేందుకు కట్టుబడి ఉన్నాం. నేవీ రిక్రూట్‌మెం ట్ నిర్వహిస్తే విశాఖ నుండే ఎక్కువ మంది ఎం పికవుతున్నారు. అరకు కాఫీని ప్రపంచ వ్యాప్తం గా ప్రమోట్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్‌ను పరిర క్షిస్తున్నాం. అతిపెద్ద ఆకర్షణగా ఉన్న కురుసర సబ్ మెరైన్ మ్యూజియం కూడా 2002లో ఇక్క డ ఏర్పాటు చేసుకున్నాం. 2017లో రూ.14 కోట్లతో టీయూ142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖపట్నంను ఆర్థిక, టెక్నాలజీ, ఫార్మా, మెడికల్ మ్యానుఫ్యా క్చరింగ్ హబ్‌గా మార్చేందుకు పని చేస్తున్నాం. వికసిత్ భారత్ లో భాగంగా ప్రధాని మోదీ డిఫె న్స్ రంగంలోనూ అభివృద్ధి సాధించేందుకు ముందుకెళ్లారు. దేశం ఆర్థికంగా దూసుకెళ్తోంది. డిఫెన్స్ రంగంలో సమర్థవంతంగా ఉండేందుకు నేవీ చేస్తున్న కృషి అసామాన్యం. మన దేశ నేవీని చూస్తే ఇతర దేశాలు భయపడుతు న్నాయి. ప్రాణాలు లెక్కపెట్టకుండా దేశం కోసం పోరాడే నేవీని మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నాం. రాష్ట్రంలో సుమారు వెయ్యి కి.మీ కోస్టల్ లైన్ ఉంది. మౌళిక సదుపాయాలు కల్పిస్తే మన యువతకు ఉపాధి, సంపద సృష్టికి ఉపయో గపడుతుంది. దేశ భవిష్యత్తును రక్షించేందుకు ఏ విధంగా ముందుకెళ్తున్నారో రాష్ట్ర ఆర్థికా భివృద్ధికి కూడా నేవీ ముందుకు రావాలని కోరుతున్నా. ఏఐ, డ్రోన్, డీప్ టెక్ నేవీకి కూడా అవసరం ఉంది. ఓషియన్ ఎకానమీలో కూడా ప్రభుత్వానికి నేవీ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నా' అని సీ.ఎం చంద్రబాబు అన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోండి.





- విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం.
- విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజంలో ప్రతి విద్యార్థి ఆదర్శంగా ఉండాలని విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయి.
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.** అల్లూరి జిల్లా పాడేరు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు.మధ్యాహ్నం భోజన పథకంతో ఇంటర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. విధ్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు.
డే.స్కాలర్ల కోస ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 20 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు.
2900.మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. కశాశాలలో ఖాళీలను భర్తీ వేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారని అన్నారు.తమిళనాడు, కర్ణాటక,తెలంగాణా,కేరళ రాష్ట్రాలతో పోలిస్తే బాలికల విద్యలో వెనుక బడి ఉన్నామన్నారు.తలిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని,ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజన సదుపాయం లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయని అన్నారు. డ్రాపౌట్లు నివారణకు, విద్యార్థులు ఉన్నత చదువులకు మధ్యాహ్నం పథకం దోహద పడుతుందన్నారు.ఇంటర్ విద్యార్థులకు మంచి పోషక ఆహారం లభిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు.విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు.సమాజంలో ప్రతీ విద్యార్థి ఆదర్శంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మజీరావు,జన సేన నేత గోంగులయ్య.ఎంపిపి సోనారి రత్న కుమారి,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# అరకు ఉత్సవం ఎవరి కోసం??.

- జి ఓ నెంబర్ 3 లేక నిరుద్యోగులకు అన్యాయం.
- ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మరణాలు.
- డొలిమోతా తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఆదివాసీలు.
- టూరిజం నిధులు స్థానిక పంచాయితీలకు కేటాయింపులు లేవు.
- అరకు ఉత్సవం అవసరమా?
- అరుకు ఉత్సవాలపై ప్రభుత్వం పునర ఆలోచించాలి.
- ఆంధ్రప్రదేశ్ గిజన సమాఖ్య.




**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.**
అరుకు ఉత్సవాలపై ప్రభుత్వం పునరఅలోచించాలి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.మాట్లాడుతూ.
జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టివేయటం,ఆదివాసి నిరుద్యోగులకు ఇటువంటి ఉపాధి అవకాశాలు లేకపోవడం,ఆదివాసి నిరుద్యోగ యువత అంతా వలస బాట పట్టటం,ఆదివాసి ఉద్యోగులకు ఎటువంటి ప్రమోషన్లు లేకపోవడం, టూరిజం నిధులు స్థానిక పంచాయితీలకు కేటాయింపు లేదు.నేటి వరకు ఆదివాసి ప్రాంతంలో డోలుమోతలతో అనేకమంది మరణించిన ఘటనాలు అనేకముంది. అభివృద్ధికి అమడ దూరంలో ఆదివాసులు ఉంటే, ఉద్యోగాలు లేక నిరుద్యోగులంతా వలస బాట పడుతుంటే,అరకు ఉత్సవాలు ఎవరి ఆనందం కోసం జరుగుతున్నారో.ప్రభుత్వం ఒక్కసారి పునరాలోచించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సముఖ్యా జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ అన్నారు.అరకు, అనంతగిరి.పాడేరు,చింతపల్లి ఆదివాసి ప్రాంతాల టూరిజం వలన కోట్లాది రూపాయలు ప్రభుత్వాలకు ఆదాయం వస్తున్న ఆదివాసి ప్రాంతం అభివృద్ధి కోసం ఎటువంటి నిధులు ఖర్చు పెట్టకపోవడం, అభివృద్ధికి నోచుకోని మా ఆదివాసి ప్రాంతం ఎక్కడ అభివృద్ధి చెందిందని ప్రభుత్వాలు ఉత్సవాలు జరుపుతుంది.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి విరి వీరిగా విరాళాలు ఇచ్చి సహకరించాలి.

సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.** భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ బలోపేతానికి వీరి వీరిగా విరాళలిచ్చి సహకరించాలని, సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ.ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలకు పై నిరంతరం పోరాటం ఆదివాసి ప్రాంత గిరిజన చట్టాలు హక్కుల రక్షణకై,సమరసిల ఉద్యమాలు నడిపిస్తున్న పార్టీ సిపిఐ అని పార్టీ ఉద్యమాలకు, విరి విరిగా విరాళనిచ్చి సహకరించాలని,వారన్నారు. ఈ కార్యక్రమంలో.సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కాదేలి చంటిబాబు,మండల సహాయ కార్యదర్శి అమర్, మువ్వల లక్ష్మణరావు,సింగర్ కొండ,కూడ,రాధాకృష్ణ,కృష్ణ, రాజశేఖర్,తనీష్,వినీత్, దున్ను తదితరులు పాల్గొన్నారు.

# 25 వేలు చెక్కును రెడ్ క్రాస్ సంస్థకు అందజేసిన జిసిసి డైరెక్టర్.

- అభినందించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 4** జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు మొబిలైజేషన్ డ్రైవ్ చేపట్టి పలువురుని లైఫ్ సభ్యులుగా,పేట్రన్ సభ్యులుగా చేర్పించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ సభ్యులు బొర్రా.నాగరాజు
రూ.25000ల చెక్కును కలెక్టర్ కు అందజేసి పేట్రన్ సభ్యులుగా చేరారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో అత్యధిక మందిని లైఫ్ సభ్యులుగా పేట్రన్ సభ్యులుగా చేర్పించాలని సూచిచారు.అదేవిధంగా జిల్లాలోని అధికారులు, సిబ్బంది కూడా లైఫ్ మెంబర్లుగా,పేట్రన్ సభ్యులుగా చేరాలని,రక్త దానానికి సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఎస్ గంగ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే..





**గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్ జనవరి 04,** పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నాడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి గారు ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కళాశాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి, ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాల ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రభుత్వ కళాశాల నుండి పొందవచ్చు అని తెలిపారు. ఈ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉంటుంది. ఎమ్మెల్యే గారు స్వయంగా విద్యార్థులకు అన్నం వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, కళాశాల ప్రిన్సిపాల్, నాయకులు డొంకాడ రామకృష్ణ, శ్రీరామ్ మూర్తి నాయుడు, రాంబాబు, కృష్ణ బాబు, సొములు, కళాశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెంటర్ వైడనింగ్ లేకే రోడ్డు ప్రమాదాలు

- బెలగాం నుండి వై.కె. ఎం.కాలనీ వరకు సెంట్రల్ వైడ్నింగ్ నిర్మించాలి
- గుడ్ షెడ్ రోడ్ లో ప్రమాదాలు కు చేపట్టాలి
- పట్టణ మెయిన్ రోడ్డు మొత్తం ట్రాఫిక్ నియంత్రించాలి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

**కురుపాం /పార్వతీపురం: పెన్ పవర్,** పార్వతీపురం బెలగాం నుండి వై.కె.ఎం. కాలనీ వరకు గల మెయిన్ రోడ్డులో సెంటర్ వైడనింగ్ లేకపోవడమే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. శనివారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం పట్టణం జిల్లా కేంద్రం అయ్యాక పట్టణంలో ట్రాఫిక్ పెరిగింది అన్నారు. ఇటీవల పట్టణ మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టినప్పటటం ఆనందదాయకమన్నారు. అయితే రాయగడ రోడ్డు నుండి బెలగాం వరకు పూర్తిస్థాయిలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. బెలగాం గెడ్డ వీధి నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి, ఇటీవల పట్టణంలో చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అయితే తోపుడు బళ్ళు, చిరు వ్యాపారులకు బతుకు మార్గం చూపించి ఆక్రమణలు తొలగించాలన్నారు. ముఖ్యంగా బెలగాం గెడ్డ వీధి నుండి వై. కె. ఎం. కాలనీ వరకు ఇటీవల రద్దీ పెరిగింది అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు ఆ ప్రాంతంలో ఉండటం, పాఠశాలలు,హెూటల్లు, సినిమా హాళ్లు ఉండడంతో ట్రాఫిక్ పెరిగింది అన్నారు. విశాఖకు రాకపోకలు సాగించే అంతర్ రాష్ట్ర రహదారి కావడంతో నిత్యం భారీ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయి అన్నారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వేళల్లో రద్దీ అధికంగా ఉంటుందన్నారు. ఈ రోడ్డులో సెంటర్ వైడనింగ్ లేకపోవడంతో వాహనాలు ఇష్టానుసారంగా ప్రయాణించి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి అన్నారు. నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారన్నారు. పలువురు అంగవైకల్యం చెందుతున్నారన్నారు. దీనివలన పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చర్యలు లేవన్నారు. శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చినబొండపల్లి గ్రామానికి చెందిన గండి గుంప స్వామి మృతి చెందడం బాధాకరమన్నారు. నిత్యం ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అయినప్పటికీ సంబంధిత పాలకులు అధికారులు తగు చర్యలు చేపట్టే పరిస్థితి లేదన్నారు. తక్షణమే బెళగాం గెడ్డ వీధి నుండి వై. కె.ఎమ్. కాలనీ వరకు, అలాగే గూడ్స్ షెడ్ రోడ్డులో సెంటర్ వైడనింగ్ నిర్మాణం చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. పాలకులు, అధికారులు ప్రజాసంక్షేమం చూడాలన్నారు.

# లూయిస్ బ్రెయిలీ సేవలు మ రువలేనివి....



**కురుపాం , పెన్ పవర్, జనవరి -4,** లూయిస్ బ్రెయిలీ సేవలు మరువ లేనిదని కురుపాం మండల విద్యాశాఖ అధికారులు ఎన్. సత్యనారాయణ ,ఎన్. రాధకృష్ణమూర్తి అన్నారు. శనివారం అంతర్జాతీయ బ్రెయిలీ దే స్థానిక భవిత కేంద్రంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐ. ఈ. డి టీచర్ ఎం. శేఖర్,కురుపాం 2 పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం కోసం లూయిస్ బ్రెయిలీ చేసిన సేవ కోసం చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో భవిత టీచర్స్ ఎం.గౌరీశ్వరి ,ఎన్. శ్రీదేవి మరియు ఎం. ఐ.ఎస్. కోఆర్డినేటర్ ఎం. శ్రావణి , ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సజావుగా పిసా ఎన్నికలు



**గుమ్మలక్ష్మీపురం , పెన్ పవర్ జనవరి 04,** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, మండల కేంద్రం లో గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీలో పీసా ఎన్నికలు ఎన్నికల అధికారి ఎ. సత్యవతి గారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకరరావు అధ్యక్షతన జరిగాయి
పిసా ఉపాధ్యక్షులుగా బొత్తాడ రవిబాబు, కార్యదర్శిగా నిమ్మక దుర్గాప్రసాద రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మాజీ సర్పంచులు బండారు నీలకంఠం, తాడంగి దమయంతి, పాలక ప్రేమానంద్, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, తెదేపా మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, టిఆర్ఎఫ్ అధ్యక్షులు రొబ్బ లోవరాజ్, ఐ రామకృష్ణ కొనిస మన్మధరావు, బుడంకాయల వెంకట్రావు, గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శి కిషోర్ వీఆర్వో జయరాం సచివాల సిబ్బంది పాల్గొన్నారు

# సృజనాత్మకతను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు.





● జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.** అల్లూరి జిల్లా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణితో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒక సారి పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణం. గ్లోబల్ వార్మింగ్,వరద హెచ్చరికలు,నీటి సుద్ధీకరణ, వర్షాల నిర్వహణపై ప్రదర్శనలు ఏర్పాటు చేసారని అన్నారు.అటల్ టింకరింగ్ ల్యాబ్పై ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో చదివిన అంశాలను ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు.అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజా రాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. గిరిజన విద్యార్థులు అబ్దల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీడారంగంలో ఆసక్తి విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు.విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ముందుగా అబ్దుల్ కలాం,సర్ సివిరామన్ సర్ అలెగ్జాండర్ ప్లెమింగ్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను ప్రదర్శించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు బహుమతులు

గత నెల 30 వ తేదీన విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంశాపత్రాలు అందజేసారు.అరడకోట ఆశ్రమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎం.శరత్ కుమార్ పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు.క్విజ్ టీం 1 లోపి.ఈశ్వరమ్మ, కె.సింహాచలం,(అరడకోట) ఎస్.సుమాంజలి (కెజిబివి,హుకుంపేట),క్విజ్ టీం -2 లో ఎస్. పర్జిని (ఉప్ప) జి.చాందిని (చింతపల్లి) పిహర్దిని (గుత్తులపుట్టు) బహుమతులు గెలుచుకున్నారు.పోస్టర్ 1 విభాగంలో కె.విజయేంద్ర ( అరడకోట) ఎం.అభిల ప్రియ, (హుకుంపేట) పోస్టర్ 2 లో కె.బాగ్యలక్ష్మి (హుకుంపేట)

పి.అజిత్ కుమార్ ( అరడకోట) రీల్స్ విభాగంలో పి.సందీప్, (అరడకోట) జి.రామా వెంకట విద్యాసాగర్ బాబు (జి.మాడుగుల) విద్యార్థులకు బహుమతులు, ప్రశంశాపత్రాలను అతిధుల చేతుల మీదగా అందజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు,శేషగిరి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు





## జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎం హెచ్ఓ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమల్ భాష గూడెం కొత్త వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్సీడీసీడీ, ఆర్.బి.ఎస్.కె కార్యక్రమాలు సర్వేలో క్యాన్సర్ బిపి షుగర్ ఉన్న వాళ్లను త్వరత గతిన గుర్తించి వైద్యం అందించడం జరుగుతుందని, అలాగే అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధులను తొందరగా గుర్తించటం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ సర్వేను చేయించుకోవాలని, అందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. గర్భిణీలు ప్రసవానికి పది రోజుల ముందే బర్త్ హోమ్లకు చేరాలని, అందుకు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త అంబులెన్స్ కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. బర్త్ హోమ్ సెంటర్ కు వెళ్లి గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధిశాఖ అధికారి జమల్ భాష, వైద్యులు డాక్టర్ వినయ్, డాక్టర్ అచ్యుత్, ఇతర ఆరోగ్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ డీకే హిమబిందు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 4:** గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే హిమబిందు తెలిపారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పరమసింగవరం గ్రామంలో గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో వైద్యాధికారి డీకే హిమబిందు వైద్య సిబ్బంది ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గ్రామానికి వెళ్లారు.గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 89 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.పదిమంది జ్వర బాధితులకు రక్తపూతలు స్వీకరించి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గ్రామంలో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు.జ్వర బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదన్నారు. ప్రస్తుతం వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో అతిసార, జ్వరాలు ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. జ్వరాలు ప్రబలిన వెంటనే బాధితులు ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని ఆమె సూచించారు.గిరిజనులు పసర మందులు,నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. గిరిజనులు మంచులో తడవకుండా గా, చలి నుండి రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు సీతా , మత్స్య కొండ పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ,శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు ప్రజల సౌకర్యార్థం : పల్లా





**గాజువాక : పెన్ పవర్, జనవరి 04:** జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి వడ్లపూడిలో రివన్యు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ,రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ

రాష్ట్ర వ్యాప్తంగా భూ ఆక్రమణలు, వివాదాలు, ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. అనంతరం ప్రజలు తెచ్చిన ఆర్జీలను స్వీకరించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా బోండా జగన్నాధం జగన్ మాట్లాడుతూ మా 87వ వార్డ్ ప్రాంతంలో ప్రధాన సమస్య 22ఏ లో కొన్ని ప్రాంతాలు ఉన్నాయని, ఆ ప్రాంతాలను 22ఏ నుండి తొలగించి వారికి విముక్తి కలిగిస్తారని ,అప్పట్లో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కోసం వడ్లపూడి ప్రాంతాన్ని తీసుకొని ఎపిఐఐసి వారు కుటుంబంలో ఒకరికి ఎంప్లాయిమెంట్ కల్పిస్తామని, కుటుంబానికి 60 గజాలు స్థలం ఇస్తామని ఒప్పందం చేసుకోవడం జరిగింది కానీ నేటికీ ఆ సమస్య పరిస్కారం జరగలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోన తాతారావు, టీడీపీ వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన అధ్యక్షులు సిరిసిపల్లి కనకరాజు, జిల్లా నాయకులు కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, ప్రగడ దానయ్య సూరిశెట్టి పెంటారావు, ఆనంద్ కుమార్,కణితి ఈశ్వరరావు, ద్రోణగిరి అప్పలనాయుడు ,,మల్లా రాము, జీవి రమణ, జోసెఫ్, బొడ్డ సన్యాసి, పోతల కృష్ణ,,జాన్ రమేష్, దాలయ్య, రాము బలిరెడ్డి నాగేశ్వరరావు, మూర్తి, గణేష్ నగర్ అసోసియేషన్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్, టీజెఆర్ నగర్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి,సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులంటే గణేష్ కు అంత చులకనా

-మాజీ ఎమ్మెల్యే కు ఆదిలక్ష్మి సూటి ప్రశ్న



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 03 ) :** దళిత మహిళలననే చులకన భావంతోనే నన్ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పై, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తనను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటన వెలువడిన నేపథ్యంలో శనివారం ఆదిలక్ష్మి తన స్వగృహం వద్ద సోదరుడు నాగేశ్వర్రావు, కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో పార్టీ పదవులు, అధికారాలు ఉపయోగించుకుని పార్టీకి వ్యతిరేకంగా పనిచేశానని నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహించిన రెండు సంవత్సరాల కాలంలో ఏనాడు తమకు స్వేచ్ఛ లేదన్నారు. అంతా ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఉండేదని, కేవలం రబ్బర్ స్టాంపులా సీట్లో కూర్చోబెట్టారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్నామని, మున్సిపల్ ఎన్నికలలో రెండుసార్లు కౌన్సిలర్ గా ఎన్నికయ్యానని అన్నారు. 2021 లో చైర్మన్ పదవి దళితులకు రిజర్వు కావడంతో తాను చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించానన్నారు. చిన్నపిల్లలకు చాక్లెట్ ఇచ్చి ఆడించినట్లు, కేవలం పదవిలో కూర్చోబెట్టారు తప్పా, మున్సిపాలిటీలో జరిగే ఏ విషయంలోనూ తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకున్నారన్నారు. మున్సిపాలిటీలో ఏ పనులు చేపడుతున్నారో కూడా కనీసం నాతో చర్చించేవారు కాదని ఆరోపించారు. ఎన్నోసార్లు సొంత పార్టీ కౌన్సిలర్లే తమను ఘోరంగా అవమానించారని, అదే విషయాన్ని సోదరుడు నాగేశ్వరరావు తో కలిసి ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించలేదని, కన్నీళ్ళతో వెనుదిరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. తనను సస్పెండ్ చేయడం ద్వారా దళితులు పట్ల ఉమాశంకర్ గణేష్ ఉన్న చిత్తశుద్ధిని బహిర్గతం చేస్తుందన్నారు. దళితులను ఆయనకు రక్షణ కవచంలా వాడుకుంటారే తప్పా, వాళ్లకు స్వేచ్ఛగా పరిపాలన చేసే అవకాశం ఇవ్వరని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఆయనను విమర్శించినా, చుట్టూ ఉన్న భజన బృందం స్పందించరని, అప్పుడు కూడా మా దళిత యువకుడే విమర్శించాల్సిన పరిస్థితి ఎమ్మెల్యేకి ఉందని ఎద్దేవా చేశారు. అసలు తనను ఎందుకు సస్పెండ్ చేశారో క్లారిటీ ఇవ్వలేకపోయారన్నారు. బడ్జెట్ సమావేశంపై వచ్చిన నోటీసు మేరకు డిసెంబర్ 31న జరిగిన మున్సిపల్ కార్యాలయానికి వెళ్లానన్నారు. అప్పటికే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎక్స్ అఫిషియో మెంబర్గా ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఆయన స్వయంగా మున్సిపాలిటీలో అభివృద్ధికి సహకరించాలని కోరారని, అందుకు నేను నాతో పాటు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి మద్దతు తెలుపామని అన్నారు. ఇదే నేను చేసిన నేరమైతే మరి నరసింహమూర్తి పై ఎందుకు సానుభూతి చూపించారని ప్రశ్నించారు. బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి అతని పట్ల సానుభూతిగా వ్యవహరించారని, తాము దళితులమనే చులకన భావం ఉండబట్టే ఆగమేఘాలపై నిర్ణయం తీసుకోగలిగారని విమర్శలు గుప్పించారు. కనీసం కౌన్సిల్ సమావేశంలో ఏం జరిగింది, ఎందుకు మేము వెళ్లాల్సి వచ్చింది, అనే వివరణ కూడా తీసుకోకపోవడం పట్ల తీవ్ర మనస్తాపం చెందినట్లు తెలిపారు. రెండు సంవత్సరాల చైర్మన్ పదవి కాలం పూర్తయిన తర్వాత కూడా, పదవికి రాజీనామా చేయాలంటూ తీవ్రమైన ఒత్తిడి చేశారన్నారు. ఎప్పటికీ తమకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడే ఉద్దేశం లేదని, తాజా పరిణామాల నేపథ్యంలో సోదరుడు నాగేశ్వరరావు, మాతో కలిసి వచ్చే నాయకులు, కార్యకర్తలతో నర్సీపట్నం అభివృద్ధికి ఏది మంచిది అనిపిస్తే అలాంటి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు మీసాల సత్యనారాయణతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వంచులా పంచాయతీలో ప్రశాంతంగా ముగిసిన పేసా ఎన్నికలు

● నాలుగు సెగ్మెంట్లలోనూ ఏకగ్రీవం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన శుక్రవారం మరియు శనివారం పంచాయితీలో నాలుగు సెగ్మెంట్లలో నిర్వహించిన పేసా గ్రామసభ కమిటీ ఎన్నికలు నాలుగు సెగ్మెంట్లలోనూ ఏకగ్రీవం అయ్యాయి. పేసా కమిటీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికలలో సిరిబాల సెగ్మెంట్ కు ఉపాధ్యక్షులుగా రీమేల కోటి, కార్యదర్శిగా ధారకని మోహన్, కోడిసింగి సెగ్మెంట్ కు పేసా ఉపాధ్యక్షునిగా మర్రి సూర్యనారాయణ, కార్యదర్శిగా గేమ్మెలా సత్యనారాయణ లను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే శనివారం ఉదయం వంచుల సెగ్మెంట్లో నిర్వహించిన పేసా ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా లొంజా మురళి,కార్యదర్శిగా కొర్ర జోగినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మధ్యాహ్నం కొత్తపాలెం సెగ్మెంట్లో నిర్వహించిన పేసా ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా అరడ గాబ్రియేలు,కార్యదర్శిగా పూజారి వెంకటరమణ ఎన్నికయ్యారు.ప్రజల చేత ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్యక్ష కార్యదర్శులకు స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువపత్రాలను అందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పేసా కమిటీ సభ్యులకు పంచాయతీకి చెందిన వనపల రాజేష్,పోత్తూరు కొండలరావు, కూడా మధు, లొంజా గణపతి, పి.గంగరాజు, వనపల ఈశ్వరరావు,కృష్ణ, ఉపాధ్యాయులు వెంకటరమణ మాస్టారు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభినందించారు.

# మోడీ విశాఖ పర్యటనలో విశాఖస్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులపై స్పష్టత చేయాలి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జనవరి 04** :జనవరి 8 వ తేదీన ప్రధాన మంత్రి మోడీ విశాఖ లో పనిచేస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ కు సొంతగనులు సమకూర్చడంపై స్పష్టత చే యాలని విశాఖ ఉక్కు పోరాట కమిటీ డిమాండ్ చేస్తున్నది. దేశంలోనే అన్ని భారీ స్టీల్‌ప్లాంట్‌లకు చట్టప్రకారం సొంతగనులు కేంద్ర ప్రభుత్వం కేటా యించింది. కానీ 35 సం?ల నుండి ఉత్పత్తి చే స్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు నేటికీ సమకూర్చలేదు. సొంత ఇనుప ఖనిజం గనులు న్న ప్రతి స్టీల్‌ప్లాంట్‌కు ఇనుపఖనిజం తవ్వటా నికి కేవలం టన్నుకు రూ?600/%-%లు మాత్రమే ఖర్చు అవుతోంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ మా ర్కెట్‌లో టన్ను రూ?8000/%-%లకు పైగా ఖర్చు పెట్టవలసి వస్తున్నది. దీనివలన విశాఖ స్టీల్‌ప్లాం ట్‌కు సాలీన రూ?3500 కోట్లు అదనంగా ఖర్చు అవుతున్నది. దీనిని నష్టంగా చూపించి కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ కంపెనీ లకు కట్టబెట్టాలని కుట్రచేస్తున్నది. గత 4సం?ల నుండి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరా డుతున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పై కక్షతో వ్యవహరిస్తున్నది. విశాఖ స్టీల్‌కార్మికు లకు, అధికారులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం, ఉన్న జీతాన్ని కూడా తగ్గించి లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. కానీ జీతాలు రాకున్నా నవంబరు, డిసెంబరు నెలలో మూడు శాతంకు పైగా విశాఖ స్టీల్‌ప్లాంట్ నూరు శాతం ఉత్పత్తి సాధించింది. విశాఖ స్టీల్‌లో రెండు కన్వర్టర్ల ఉత్పత్తి 115శాతం రికార్డు స్థాయిలో ఉత్పత్తి పెంచింది. విశాఖ స్టీల్‌ప్లాం ట్‌కు పోటీగా ఆర్సీలార్ మిట్టల్‌తో నక్కపల్లిలో ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌ను పెట్టించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా ఆర్సీలార్ మిట్టల్‌కు సొంత ఇనుప ఖనిజగను లు కేటాయించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచనలు చేస్తున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాం ట్‌ను దెబ్బతీయడానికే ఆర్సీలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్నా రు. దక్షిణభారతదేశంలో నాణ్యమైన స్టీల్ అమ్మకా ల్లో విశాఖ స్టీల్ అగ్రభాగాన ఉంది.ప్రధానమంత్రి మోడీ విశాఖపట్నం వస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మరల 4వేలమంది కాంట్రాక్ట్ కార్మి కులను తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నా రు. ఏ స్టీల్‌ప్లాంట్‌లో లేని విధంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 55సం?లు దాటినవారందర్నీ తొలగిం చడానికి కాంట్రాక్టర్ల వారీగా లిస్టులు సిద్ధం చేసా రు. మరోవైపున ప్రతి కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తు న్న 30శాతం కార్మికులను తొలగించడానికి మరో లిస్టు సిద్ధం చేస్తున్నారు. మోడీ పర్యటన పూర్తి కాగానే వీరందరినీ తొలగించాలని కేంద్ర ప్రభు త్వ స్టీల్ శాఖ నుండి ఆదేశాలు వచ్చాయని తెలిసింది.మోడీ పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కుపరిరక్షణ పోరాటకమిటీ నిరసన కార్యక్ర మాలు నిర్ణయించింది. జనవరి 4న స్టీల్‌ప్లాంట్ లోని అన్ని హెచ్ఓడి కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసనలు ఉంటుంది. జనవరి 6వ తేదీన కూర్మన్నపాలెం జంక్షన్ నుండి చలో కలెక్టరేట్ కార్యక్రమం జరుగుతుంది. జనవరి 7న విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా వామ పక్షాల ధర్నా జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ఉన్న విశాఖ స్టీల్ శిభిరం వద్ద ఉంటుంది.
ఈ కార్యక్రమాలను జయప్రదంచేయాలని కోరుతున్నాము.

# దామనపల్లి, పిప్పలదొడ్డి గ్రామ సభ పేసా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీలో శనివారం ఉదయం దామనాపల్లిలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ అధ్యక్షతన పేసా కమిటీ ఎన్నికల పర్యవేక్షణ అధికారి మధుసూదన్ రావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా జల్లి వెంకటేష్, కార్యదర్శిగా వంతల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిప్పలదొడ్డి గ్రామసభ పెస కమిటీ ఎన్నికలలో ఉపాధ్యక్షుడిగా సిందరి రాజబాబు, సెక్రటరీగా సీందరి కర్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగలక్ష్మి,వీఆర్వో రామారావు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, మహిళా పోలీస్ భారతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, ఎంపిటిసి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి విఘాతం - జోనల్ కమిషనర్ శేషాద్రి

**జెడి ఫౌండేషన్ మరియు జీవీఎంసీ ఆధ్వర్యంలో అవగాహన**






**గాజువాక పెన్ పవర్, జనవరి 04:**ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి విఘాతం కలుగుతుందని జోనల్ కమిషనర్ బి.ర్.యస్ శేషాద్రి అన్నారు జెడి ఫౌండేషన్ మరియు జీవీఎంసీ ఆధ్వర్యంలో గాజువాక మహిళా రైతుబజార్ వద్ద నిర్వహించిన ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.ర్.యస్ శేషాద్రి, ఏయంహెచ్ఓ కిరణ్ కుమార్,జెడి ఫౌండేషన్ విశాఖ జిల్లా కన్వీనర్ కృష్ణయ్య పాల్గొన్నారు,

మహిళా రైతు బజార్ కు వచ్చే వినియోగదారులకి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వారి వద్ద నుంచి ప్లాస్టిక్ సంచిని తీసుకొని వారికి జెడి ఫౌండేషన్ వారి గుడ్డ సంచిని అందజేశారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ మైక్రో ప్లాస్టిక్ వల్ల మానవజాతి మనగడకు ముప్పువాటిల్లుతుందని, భూమిపైన, నీటిలో ఉండే జీవరాసులు ఆ ప్లాస్టిక్ ని తినడం వల్ల మానవులపై కలిగే దుష్ప్రభావాలను వినియోగదారులకు వివరించారు. మైక్రో ప్లాస్టిక్ వల్ల మానవులకు క్యాన్సర్ మొదలైన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు,సానిటరీ సూపర్వైజర్లు,జీవీఎంసీ సిబ్బంది జెడి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# 9 తేదీన పాడేరు లో మౌలిక పరీక్ష కు హాజరు కావాలి.

**ఆయా పోస్టు దరఖాస్తు అభ్యర్థిలకు పిఓ విజయ కుమారి ఆదేశం.**



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 4:** మండల పరిదిలో ఆయా పోస్టుల ఖాళీల భర్తీ కి దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈ నెల 9 తేదీన పాడేరు లో నిర్వహించే మౌఖిక పరీక్షకు విధిగా సకాలంలో హాజరు కావాలని సిడిపిఓ విజయకుమారి తెలిపారు. మండలంలో 7 అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీ కి ఇప్పటికే నోటిఫికేషన్ చేసిన నేపథ్యంలో ఖాళీగా ఉన్న బి. కొత్తూరు పంచాయితీలో -4 , రాజులపాడు 1, దవడగొయ్య1, జోగుంపేట1, లలో ఆయా పోస్టులు భర్తీ చేయనున్నట్టు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసిన ఆయా గ్రామాల అభ్యర్థులు పాడేరు లో జగిగే మౌలిక పరీక్ష కు హాజరు కావాలని తెలిపారు. వీటికోసం కాల్ లెటర్స్ కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయంలో తీసుకొనుటకు 6 వ తేదీన ఆయా అభ్యర్థులు స్వయముగా వచ్చి పొందాలని పిఓ వియజకుమారి ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి: సిఐటియు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 4:** విశాఖ నగరంలోఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులలో కొంతమందికి కక్షపూరితంగా జీతాలు చెల్లించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ జిల్లా హాస్పిటల్ %డ% నర్సింగ్ హోమ్ యూనియన్ సిఐటియు శనివారం నాడు జగదాంబ కూడలి నుంచి ర్యాలీ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి యూనియన్ ప్రధాన కార్యదర్శి వై రాజు మాట్లాడుతూ ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇప్పటికే 38 మందిని విధుల్లోంచి తొలగిస్తామని ముందస్తు నోటీసులు ఇచ్చిన క్రమంలో కార్మికులు పోరాడి తమ ఉద్యోగాలను న్యాయబద్ధంగా కాపాడుకున్నారని ఇది సహించలేని హాస్పిటల్ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన జీతాలను ఆపివేసి వారిపై కక్ష సాధింపుకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గపు చర్యలను ఖండిస్తూ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కి ఫిర్యాదు చేయడానికి ర్యాలీ నీ నిర్వహించారు. జే సి ఎల్ వెంటనే యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పించాలని,యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యంతో మాట్లాడి జీతాలు చెల్లించేలా చూస్తామని లేబర్ ఆఫీసర్ హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కానీ ఎడల కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు ఎటువంటి పోరాటానికైనా వెనకాడరని వై రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూకరాజు, శేఖర్, సుబ్బారావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామరాజు పెన్ పవర్ జనవరి 4:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులకు పారామెడికల్ సిబ్బందికి సిబ్బందికి విజ్ఞప్తి.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేరు.సి.సి.కిరణ్ పేరును ఉపయోగించి కొంతమంది దళారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారి.నాకు బాగా తెలుసు అని అలాగే సీ.సీ.కిరణ్ బాగా తెలుసని.నమ్మబలికి వాళ్ల యొక్క లబ్ధి కోసం మా పేర్లు ఉపయోగించుకొని జిల్లాలో చాలామంది చలామణి అవుతున్నారు.అటువంటి వారుకు మాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేయుచున్నాము. ఎవరైనా ఇంతకుముందు గాని.ఇకమీదట గాని మా పేర్లు చెప్పి ఏదైనా లబ్ది పొందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి నోటీసుకు తీసుకురావాలని కోరుకుంటున్నాము. ఉద్యోగము కోసము దరఖాస్తు చేసుకునే సమయంలో సర్వీస్ సర్టిఫికెట్లు విషయంలో కూడా దళారులు మేం వైద్యాధికారి సంతకం పెట్టిస్తామని నమ్మబలికి లబ్ధి పొందుతున్నారని నోటీస్కువచ్చింది వైద్యాధికారులు సిబ్బందివైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నాము.
ఇక మీదట ఏమైనా ఇలాంటి ఇష్యూస్ మా నోటీసుకి వచ్చినట్లయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకురావాలని.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
అల్లూరి జిల్లా.

# స్పీకర్ అయ్యన్న పాత్రుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు





**ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ సభ్యులు**

**జర్నలిస్టుల ఇన్సూరెన్స్ కోసం చర్చించిన రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు ఎం.లత**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 04** :ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లా కార్య వర్గ సభ్యులు తెలిపారు.ఈ సందర్భం గా రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు ఎం.లత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల సమ స్యలపై పోరాడుతుందని అయ్యన్న పాత్రుడికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం వివరించారు. ప్రధాన సమస్య జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో ప్రమాదవశాత్తు జర్నలిస్టులకి ఏమైనా జరిగితే కుటుంబం రోడ్డు న పడిపోతుందని.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృ ష్టి పెట్టి జర్నలిస్టులకు న్యాయం జరిగే చూడాల ని కోరారు.. ఆయన సానుకూలంగా స్పందించి టిడిపి ప్రభుత్వం జర్నలిస్టు ఎప్పుడు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని.. జర్నలిస్టులు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించా లని ఆయన తెలిపారు.
ఈ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి మహిళా విభాగ అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జిసిసి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్.



గిఫ్ట్ హంపర్ ఇస్తున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 4.**నేవి డే సందర్భంగా విశాఖపట్నం విచ్చేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర జిసిసి చైర్మన్.కిడారి శ్రావణ్ కుమార్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి జిసిసి గిఫ్ట్ హంపర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూఈ ఏడాది అరకు కాఫీ పై దృష్టి పెట్టి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి అధిక మొత్తం లో జిసిసి. ద్వారా కొనుగోలు జరిగే విధంగా చూడాలని అలాగే జిసిసి బలోపేతానికి కృషి చేయాలని జిసిసి మీద ప్రజలకు నమ్మకం కలిగించాలని జిసిసి ద్వారా ప్రజలకు ఆర్థిక అభివృద్ధి జరగాలని.జిసిసి అంటే ఒక బ్రాండ్ గా తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర జిసిసి ఛైర్మెన్ కిడారి.శ్రావణ్ కుమార్ ను సూచించారు.

# సజావుగా యు చీడిపాలెం పంచాయితీ లో పిసా ఎన్నికలు.





**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 4 :** మండలంలో ఉన్నమారుమూల పంచాయతీల్లో మూడు క్లస్టర్లలో శుక్ర, శనివారం జరిపిన ఎన్నికల్లో పిసా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్టు యు. చీడిపాలెం సర్పంచ్ దడల రమేష్ తెలిపారు. ఈ మేరకు యూ. చిడిపాలెం లో టీడీపీ నాయకులు పల్లలా అబ్బాయిరెడ్డి, తో పాటు వైసిపి నాయకులు సర్పంచ్ దడేలా రమేష్ ల ఆధ్వర్యంలో జరిపిన ఈ ఎన్నికల్లో యర్రకొండ వైస్ ప్రసిడెంట్ గా గేమ్మెల రఘురాం, సెక్రటరీ గా బొనంగి ఆనంద్ ఎన్నిక కాగా, పలకజిడి పంచాయితీలో వైస్ ప్రసిడెంట్ గా గెమ్మెల సింహాద్రి, సెక్రటరీ గా కొర్ర సింహాచలం ఎన్నికైనట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. అలాగే యూ. చిడిపాలెం లో వైఎస్ ప్రసిడెంట్ గా సిరిబాల సత్తిబాబు, సెక్రెటరీ గా బండి శ్రీనుబాబులు ఈ పిసా ఎన్నికల్లో ఎన్నికున్నట్టు సర్పంచ్ రమేష్ తెలిపారు. అన్నీ గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు లేకుండా సజావుగా నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ ఎన్నికలను డిజిటల్ అసిస్టెంట్ వరలక్ష్మి ముందుగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారని దీంతో ఆయా పొలింగ్ కేంద్రాల్లో ప్రజలు సహకరించటంతో వారందరికీ , అధికార్లు కు సర్పంచ్ దాడేలా రమేష్ కృతజ్ఞతలు తెలియజేసారు. కుటమి నాయకులు వీరారెడ్డి, వైసీపీ నేతలు వెంకట్రావు, ఎంపీటీసీ మాధవరావు, వైస్ సర్పంచ్ చిరంజీవి, శ్రీను, గురుమూర్తి, దామోదర్, బుద్దు, సచివాలయ సిబ్బంది పద్మనాభం, మహిళా పోలీస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం





- సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విద్యార్థుల భవిత కోసం ప్రత్యేక కృషి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- విశాఖపట్నం ప్రభుత్వ మహిళా జూనియర్ కలశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 4 :** రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ఈ ప్రభుత్వం తపన పడుతోందని, అం దులో భాగంగానే ప్రభుత్వ జూనియర్ కళాశా లల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకా న్ని ప్రారంభించుకున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక పాత జైల్ రోడ్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాళాశాలలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసా ద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయ స్వామి మాట్లాడు తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం రా ష్ట్ర ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోందని, దానిలో భాగంగానే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిం దని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై పూర్తి శ్రద్ధ వహించి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవా లని హితవు పలికారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటు నందించాలని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర వ్యా ప్తంగా మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తుందని గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థు ల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మహోన్నత కృషిచేస్తుందన్నారు. పేద విద్యార్థు లకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వ మే సమకూరుస్తుందని, విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు శ్రమిం చాలని హితవు పలికారు. అనంతరం మధ్యా హ్న భోజన పథకాన్ని ప్రారంభించి, స్వయంగా వడ్డన చేసి విద్యార్థులతో కలిసి మంత్రి సహఫం క్తి భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టిందని, విద్యార్థుల భవిత కోసం విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకు వచ్చి, విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పేద విద్యా ర్థల ఎన్రోల్ పెంచి, వారికి నాణ్యమైన పౌష్టికాహా రాన్ని అందించేలా ఈ పథకం అమలు జరుగు తుందని అన్నారు. విశాఖపట్నం జిల్లా వ్యాప్తం గా పది జూనియర్ కళాశాల్లో 5,600 మంది వి ద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా భో జనం అందిస్తున్నామన్నారు. అనంతరం మధ్యా హ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వడ్డన చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. శ్రీలేఖ, శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ రామా రావు, డీఈఓ ప్రేమ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, మహిళా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జె. విజయ, అధ్యాపకులు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.





## రైతు కేంద్రం సహాయకులతో సమీక్ష సమావేశం



**పద్మనాభం.పెన్ పవర్,జనవరి 04 :**మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతు కేంద్ర సహాయకులతో సమీక్ష సమావేశం పద్మనాభ మండల వ్యవసాయ కార్యాలయంలో శనివారం మండల వ్యవసాయ అధికారి ఎం వి చలాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రవిబి సీజన్లో వేసిన వివిధ రకాల పంటల నమో వేయాలన్నా రు త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. దాంతో పాటే ఈ కేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు చోడు పంట వేసిన రైతులు పంకపోయిన రైతులకు 8 శాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు

## కొత్తపాలెం సర్పంచ్ సారధ్యంలో ఏకగ్రీవంగా పీసా కమిటీల ఎన్నిక

ఉపాధ్యక్షులు కిముడు కిరణ్, కార్యదర్శి సాగిన చిరంజీవి.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4:-** మండలంలోని కొత్తపాలెం పంచాయితీ ఆరు గ్రామాల్లో స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం, బెన్ని బాబు ల ఆధ్వర్యంలో శనివారం పీసా కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిగాయనీ ఎలక్షన్ ఆఫీసర్ పలాస ప్రసాద్ రావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా ముగిసాయని చెప్పారు. కొత్తగా ఎన్నికైన పిసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శుల పదవి కాలం ఐదేళ్లు పాటు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు కిముడు కిరణ్, కార్యదర్శి సాగిన చిరంజీవిలు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగా తగిన పరిపాలనకు లోబడి పని చేస్తామని, గిరిజన వర్గాల సంప్రదాయాలు మరియు ఆచారాలను పరిరక్షించడం కొరకు కట్టుబడి పని చేయడమే గాక, గిరిజన అవసరాలకు అనుకూలమైన నిర్దిష్ట అధికారాలతో తగిన స్థాయిలో పంచాయితీలో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, బిజెపి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, ఎంపీటీసీ మఠం గణేష్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## లంబసింగిలో పీసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం.

ఉపాధ్యక్షునిగా బలరాం, కార్యదర్శిగా వెంకట నాగరాజు-



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 4:-** మండలంలోని ఆంధ్ర కశ్మీర్ లమ్మసింగిలో పీసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయిందని పీసా కమిటీ ఎన్నికల అధికారి సత్యనారాయణ రాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ లంబసింగి పీసా కమిటీ ఎన్నికలలో ఉపాధ్యక్షునిగా మర్రి బలరాం, కార్యదర్శిగా సరమండ వెంకట నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బలరాం, వెంకట నాగరాజు లు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు, హక్కులు రక్షణకు పీసా కమిటీ ఎంతగానో దోహదపడుతుందని, ఈ ఎన్నికలలో తమపై నమ్మకం ఉంచి తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదు.....

మండల బిజెపి అధ్యక్షులు రాంబాబు......



**నాతవరం పెన్ పవర్ (జనవరి 04):** బిజెపి మండల అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు చుకల రాంబాబు ఆరోపించారు. బూత్ కమిటీ నెంబర్లు ఎన్నుకోవలసిన అధ్యక్షుడిని అనకాపల్లి నుంచి వచ్చిన వ్యక్తి ఎన్నుకోవడమేంటని అన్నారు. నాతవరం మండలం లో శుక్రవారం జరిగిన బిజెపి మండల పార్టీ అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్య కంగా నిర్వహించాలని మండలంలో ఉన్న వివిధ గ్రామాలకు బూత్ కమిటీలు వేయడం జరిగిందని,,మెజారిటీ బూతు కమిటీల సభ్యులు అధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకుంటారో వారినే అధ్యక్షులుగా ప్రకటించాలి. కానీ నాతవరంలో అలా జరగలేదని,ఎన్నికలు నిర్వహించమని చెప్పిన వినకుండా అనకాపల్లి నుంచి వచ్చిన వ్యక్తి తనకు అనుకూలమైన వ్యక్తి పేరు ప్రకటించడం కోసం బూత్ కమిటీ అధ్యక్షులను ఎలక్షన్ హాల్ నుంచి బయటకు పంపేసి తలుపులు వేసి నచ్చిన వ్యక్తి పేరు ప్రకటించి వెళ్ళిపోవడమేంటని రాంబాబు ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్ పెట్టి అందులో నెగ్గిన వ్యక్తిని ప్రకటించమని ఎన్నిసార్లు విన్నవించిన ఏకపక్ష దోరణిలో ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పురంధేశ్వరికి ఫిర్యాదు చేయడం జరిగిందని,ఈ ఎన్నిక చెల్లదని,మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు మీడియాకు తెలియజేసారు.

## స్వచ్ఛతా హీ సేవతో గ్రామాల పరిశుభ్రత....

- సర్పంచ్ మిరపల వెంకటరమణ.....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 04):** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల ద్వారా గ్రామాల పరిశుభ్రత సాధ్యపడుతుందని పెద గొలుగుండ పేట సర్పంచ్ మెరుపుల వెంకటరమణ అన్నారు. శనివారం మండలంలో గల పెద గొలుగొండపేటలో సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ మిరపల వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. పరిశుభ్రత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కల నాటి పరిరక్షించవలసిన బాధ్యత అందరూ పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమరాన సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

డొక్కా సీతమ్మ యొక్క ఔన్నత్యాన్ని వివరించిన డాక్టర్ వంపూరు గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కలెక్టర్ ఏ ఎస్. దినేష్ కుమార్ పాల్గొన్న కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య మాట్లాడుతూ డొక్కా సీతమ్మ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఒక ఆదర్శవంతమైన మహిళ సమాజానికి ఏ రకంగా ఉపయోగపడగలదో తన సామాజిక స్పృహ ఏమిటో నిరూపించుకుంటూ లంక గ్రామాలకు సంబంధించిన ప్రజలు వరదలు విపత్తులు కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదురుకునే సమయంలో అటువంటి వాళ్లకు అన్నం పెట్టీ ఆదుకొని, నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచిన డొక్కా సీతమ్మ గారి యొక్క పేరుతో జనసేన పార్టీ అనేక సందర్భాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాన శిబిరాలు, సేవ కార్యక్రమాలు నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే,అని అన్నారు.. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలకు పార్టీ నాయకుల పేర్లు పెట్టుకుండా సామాజిక శృహ కలిగిన వ్యక్తులు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల పేర్లు, రూపకల్పన చేస్తున్న తరుణంలో అందులో భాగంగా డొక్కా సీతమ్మ యొక్క పేరును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపాదించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించడం తద్వారా జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్దులకు మధ్యన భోజన పథకం పెట్టీ స్వచ్ఛమైన భోజనం అందిస్తూ, ఉన్నతమైన మంచి విద్యను అభ్యసిస్తూ, భవిష్యత్తులో వాళ్లకు మంచి భవిష్యత్తును అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అదర్శమైనటువంటిది అన్నారు. నేటి తరం విద్యార్థిని విద్యార్దులు డొక్కా సీతమ్మ గారి ఆశయాలకు, ఆచరించి ఆమె యొక్క స్ఫూర్తితో నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, డొక్కా సీతమ్మ అపర అన్నపూర్ణమ్మ అని,ఆపదలో అమ్మలా వచ్చావు అని కాకుండా అమ్మే దిగి వచ్చి అన్నం పెట్టే దేవత, కడుపుచేత పట్టుకొని నడిచే ప్రతి అడుగుకి బలాన్ని నింపే దైవం, అన్ని దానాల్లో అన్నదానం గొప్పది అంటారు..నేడు జరుగుతున్న ప్రతి అన్నదానానికి నీ నామమే తొలి వాచకం అమ్మ.అని ఇలాంటి ఆదర్శమూర్తులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులతో కలిసి భోజనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏస్.శ్రీనివాస్ రావు, డీఈవో బ్రహ్మాజీ, ,డి.ఐఈఓ పి.అప్పలరాజు,కళాశాల సిబ్బంది మరియు పాడేరు మండల ఎం.పి.పి.రత్నకుమారి,జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా.నాగరాజు, విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి.పద్మ,అధికార ప్రతినిధి బొనుకుల.దివ్యలత, అరకు పార్లమెంట్ ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్ కొర్ర.కమల్ హాసన్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్ అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి.నగేష్, హుకుంపేట మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పాడాల్, సుర్ల.సుమన్, మజ్జి సంతోష్,పూజారి.శివ, డి.వెంకట రమణ, లగిసిపల్లి సర్పంచ్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పెదవలస పంచాయతీలో ప్రశాంతంగా పేసా కమిటీ ఎన్నికలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేసా కమిటీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, రాజకీయ జోక్యం లేకుండా జరిగాయి. గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలో నిర్వహించిన పేసా కమిటీ ఉపాధ్యక్ష కార్యదర్శ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన పార్టీకి చెందిన సర్పంచ్ పి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన పేసా కమిటీ ఎన్నికలలో రంపుల సెగ్మెంట్ కు ఉపాధ్యక్షులుగా కోర్రా బాలయ్య, కార్యదర్శిగా గెమ్మెలి దొరబాబు ఎన్నికయ్యారు. అలాగే చాపరాతిపాలెం సెగ్మెంట్లో ఉపాధ్యక్షుడిగా గడుతూరి జయరాం, కార్యదర్శిగా కసింకోట రమణ, అలాగే పెదవలస క్లస్టర్లో ఉపాధ్యక్షుడిగా కంకిపాటి గిరిబాబు, కార్యదర్శిగా గుంట ధనుంజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన పిసా కమిటీ సభ్యులు మాట్లాడుతూ చట్టం యొక్క విధి విధానాలకు లోబడి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి గ్రామాల యొక్క వనరులను కాపాడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. గెలుపొందిన కమిటీ సభ్యులను వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, మాజీ పి ఎస్ సి హెచ్ చైర్మన్ వసుపరి ప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్, నూకరాజు తదితరులు అభినందించారు.

# గంజాయి అక్రమ రవాణా భార్య భర్తకు 4 ఏళ్ళు జైలు శిక్ష.

**చింతపల్లి ప్రొహిబిషన్ %ిడ% ఎక్సైజ్ సీఐ కుర్మారావు.**



**చింతపల్లిపెన్ పవర్ జనవరి 4:-** మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికిఅక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న భార్య భర్తలు ఇద్దరికీ నాలుగేళ్ల జైలు శిక్ష, 10 వేలు జరిమానా విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ జె కుర్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 ఏడాదిలో మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి అక్రమంగా 10 కిలోల గంజాయి తరలిస్తూ చింతపల్లి మండలంలోని చిట్రాలగొప్ప గ్రామ సమీపంలో పట్టుబడిన అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బెన్న గోపాలపట్నం గ్రామానికి చెందిన తాడి అప్పలనాయుడు, తాడి లక్ష్మి దంపతులిద్దరికీ నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. దంపతులిద్దరూ జైలు జీవితం గడపడం వలన ఆ కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, గంజాయి సాగు తో పాటు అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు ఉంటాయి

## చెడు వ్యసనాలకు యువత బానిసలు కావద్దు

- గంజాయి పంటలు వద్దు- ఉద్యానవన పంటలే ముద్దు
- సీఐ వరప్రసాద్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 4:** యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ పదిమందికి ఆదర్శంగా నిలవాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఇచ్చే పంటలను పండించకుండా ఉద్యానవన పంటలే పండించాలని గూడెం కొత్త వీధి సీఐ వరప్రసాద్ తెలిపారు. శనివారం సాయంకాలం గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ, దొడ్డి కొండ గ్రామంలో ఆయన గ్రామ ప్రజలతో యువకులతో మాట్లాడారు. గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్య వ్యవసాయం ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు భవిష్యత్తు కోసం ఎన్నో మార్గాలను చూపిస్తుందని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని, పదిమందికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా యువత ఉండాలని, గంజాయి పండించిన, రవాణా చేసిన శిక్షార్హులు అవుతారని, ఎంతోమంది యువత గంజాయి కేసుల్లో జైల్లో మగ్గుతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోవద్దని,ఆన్లైన్ లోన్ యాప్ల వాడవద్దు అని సూచించారు. యువత మత్తుకు బానిస కావొద్దు అని తెలిపారు.రంగురాళ్ల జోలికి వెళితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపారు. నాటు సారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే బెల్టు మద్యం షాపులు నిర్వహించిన, మద్యం అమ్మిన, రంగురాళ్ల వ్యాపారులు ప్రోత్సహించిన వెంటనే మాకు సమాచారం తెలియజేయాలని తెలిపారు. రైతులు తాము పండించిన పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని, వ్యాపారులకు అమ్మినప్పుడు తూకాలలో మోసం లేకుండా రైతులు చూసుకోవాలని తెలిపారు.మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా మీకు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటామని నిరాభ్యాంతరంగా మీ సమస్యలను చెప్పుకోవచ్చని సీఐ వరప్రసాద్ గ్రామస్తులకు తెలిపారు.

# బలపం పంచాయితీలో పీసా కమిటీ ఎన్నిక ప్రశాంతం.

- ఏకగ్రీవమైన ఎన్నిక.
- ఉపాధ్యక్షునిగా రంగారావు, కార్యదర్శిగా పరమేశ్వరరావు.
- సర్పంచ్ రమేష్ నాయుడు.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4:-** మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయితీ లో శనివారం నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవమయ్యాయని ఆ పంచాయతీ సర్పంచ్ రమేష్ నాయుడు అన్నారు. పంచాయతీలోని బూరుగు బైలు పరిధిలో గల 9 గ్రామాలకు సంబంధించి నిర్వహించిన ఎన్నికలో పీసా కమిటీ ఉపాధ్యక్షుడిగా కొర్ర రంగారావు, కార్యదర్శిగా మొండిపల్లి పరమేశ్వర రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తొమ్మిది గ్రామాల ప్రజలకు, ఎన్నికల అధికారి చంద్రబాబు, సచివాలయ ఇంచార్జ్ కార్యదర్శి రవికుమార్, వార్డు నెంబర్ లింగారావు లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమిలో సంక్షేమ పాలన శూన్యం.

- కిడ్నీ బాధితులకు వాసుపల్లి 10,000 ఆర్థిక సాయం
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**దక్షిణ నియోజకవర్గంలో కిడ్నీ సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరి పేషెంట్లకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5000 చొప్పున 10,000 లు మెడి కల్ ఖర్చులకు అందజేశారు. ఆశీలమెట్ట కార్యా లయంలో శనివారం సొంత నిధులు రోగులకు స్వయంగా అందజేసి అండగా నిలి చారు. 27వ వార్డు దొండపర్తి ప్రాంతనికి చెందిన దల్లి శ్రీనివాస్ (48) లివర్ మరియు కిడ్నీ సమస్యతో కొన్ని నెల లుగా ఇబ్బంది పడుతున్నాడని, అలాగే ఆశీల్ మెట్ట ప్రాంతానికి చెందిన ఎల్లపిల్లి జ్యోతి (62) కిడ్నీ సమస్యతో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ వారిద్దరికీ సహాయం అందజేసి తాను న్నానంటూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు నిత్యవసర సరుకు లు కొనలేని స్థితికి తీసుకువచ్చిన కూటమి ప్ర భుత్వం సంక్షేమాన్ని అందించలేక ఏడు నెలలు గా ప్రజలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నా రని మండిపడ్డారు. నాడు ప్రజలు నాడిని తెలు సుకున్న వైయస్సార్ ఆరోగ్యశ్రీ రెట్టింపు చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నా రు. ఉచిత వైద్యంతోపాటు ఇంటి వద్ద మందు ఖర్చులకు కూడా ఆసరా అందజేసిన వైసిపి ప్రభుత్వం చేసిన మేలు ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతున్నాయని వెల్లడించారు. సంక్షే మాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసిన చంద్రబా బు డాబు మాటలతో మద్యాన్ని ఏరులై పారిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభు త్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేయాలని డిమాండ్ చేశారు. జగనన్న హయాంలో వార్డు సచివాలయాల ద్వారా రూపాయి అవినీతి లేకుండా ప్రభుత్వ పనులు నిర్వహించే వారిని, కానీ నేడు ప్రతి ప్రభుత్వ సర్టిఫికెట్లకు లంచాలు లేకుండా పని జరగడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నీలపు సర్వే శ్వర్ రెడ్డి,పీతల వాసు, ఆలయ మాజీ చైర్మన్ బోరా విజయ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,పాటోజు అర్జు న్ ప్రసాద్, మూగడ రాజేష్ ,గనగళ్ల రామరాజు, చింతకాయల వాసు చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు,



- చోరీ సొత్తు స్వాధీనం విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,







**విజయనగర క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,జనవరి 04 :**వీదుల్లో సంచరించే అనుమానస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైనా 18 తులాల బంగా రు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న విజయ నగరం 1వ పట్టణ పోలీసులు,దొంగతనం కేసు ను చేధించుటలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసిన విజయనగ రం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని కాళి ఘాట్ కాలనీలో ఒక ఇంటిలో దొంగతనంకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 18 తులాల బంగారు వస్తు వులను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు, నింది తులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 4న వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – వీదుల్లో బెలూన్లు అమ్ముతూ, అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తే. 24 డిసెంబర్ 2024 ఉదయం 11 గంటల సమయంలో కాళిఘాట్ కాలనీలో నివాసం ఉంటున్న కొట్టక్కి జగన్మోహనరావు టైలరింగు షాపుకు వెళ్ళగా, అతని భార్య కూడా ఇంటికి తాళం వేయకుండా గాజులు కొనుగోలు చేసేం దుకుగాను దగ్గరలోని గాజులషాపుకు వెళ్ళగా, గుర్తు తెలియని ఒక మహిళ వీధిలో బెలూన్లును విక్రయిస్తూ, తలుపు వేయకుండా ఉన్న ఫిర్యాది ఇంటిలోనికి ప్రవేసించి,ఇంటిలోగల 18 తులాల బంగారు వస్తువులను దొంగిలించుకొని పోయి నట్లుగా, సదరు వస్తువులు రూ. 3.60 లక్షల విలువ ఉంటుందని విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా,1 వ పట్ట ణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేప ట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కేసులో ఫిర్యాది ఇంటికి సమీపంలోని మాం సం దుకాణం వద్ద ఉన్న ఒక మహిళ ఫిర్యాది ఇంటి నుండి బయటకు వస్తున్న గుర్తు తెలియ ని మహిళను, ఇద్దరు పిల్లలను చూచి, ప్రశ్నించి నట్లు, అందుకు బదులుగా ఆమె వర్షం కారణం గా కాసేపు అక్కడ తలదాచుకున్నట్లుగా తెలిపి, పరారయ్యారని తెలిపిన ఆధారంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి, నేరంకు పాల్పడిన వ్యక్తులను ఝుర్కండ్ కు చెందిన వారుగా గుర్తించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయ నగరం 1వ పట్టణ పోలీసులకు వచ్చిన ఖచ్చి తమైన సమాచారంతో దొంగతనంకు పాల్పడిన వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి చోరీకి పాల్పడిన 18 తులాల బం గారు ఆభరణాలను 1వ పట్టణ పోలీసులు రికవరీ చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయుటలోను, చోరీ సొత్తును రికవరీ చేయు టలో క్రియాశీలకంగా పని చేసిన 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్.ఐల వి.ఎల్. ప్రసన్న కుమార%ిడ%, కానిస్టేబు ళ్ళు ఎన్.గౌరీ శంకర్, టి.శ్రీనివాస్, కే.సన్యాసి నాయుడు, మహిళా కానిస్టేబుళ్ళు కే.మంగమ్మ, షేక్ మీరాబి లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాస రావు, సిఐలు ఎస్.శ్రీనివాస్, ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# చింతపల్లి జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ భోజన పథకం








**సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా జూనియర్ కళాశాలలలో డే స్కాలర్ల కోస0 డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్నిప్రవేశపెట్టడం జరిగిందని సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రోజు నుండి ప్రవేశ పెట్టిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం అమలుతో విద్యార్థులు మధ్యాహ్నం సమయం వృధా చేసుకునే అవకాశ0 లేకుండా ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాశించడానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా భోజన సమయం అదనంగా మిగులుతున్నందున విద్యా ప్రమాణాలు కూడా మరింత మెరుగుపడి నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయం వ్యక్త పరిచారు. పథకం అమలుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖాధికారులకు జేసి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా జేసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య కళాశాల చింతపల్లి సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతముగా ముగిసిన నేవీ విన్యాసాలు

- నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి






**విశాఖ క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్,విశాఖపట్నంజనవరి. 04** :నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. ఆధ్వర్యంలో శనివారం ప్రశాంతము గా ముగిసిన నేవీ విన్యాసాలు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటన,నేవీ విన్యాసాలు వీక్షించే బీచ్ రోడ్ వద్ద ఏటువంటి అపశృతులు జరుగకుండా స్వయంగా బందోబస్తు చర్యలను పర్యవేక్షించిన నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి,
ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటన సజావుగా జరిగేలా ముఖ్యమం త్రి ప్రయాణించు అన్ని మార్గాల వద్దా,నేవీ విన్యా సాలు జరిగిన మెయిన్ డయాస్ వద్ద ఉన్నతాధి కారుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పా టు చేసి ,సి.పి ప్రత్యక్షముగా పర్యవేక్షించారు

# చౌడుపల్లి పంచాయతీలో ఏకపక్ష పీసా ఎన్నికను రద్దు చేయండి

- ప్రజాభీష్టం మేరకు ఎన్నిక నిర్వహించాలి
- చౌడుపల్లి సర్పంచ్ లలిత, ఎంపీటీసీ మీనా కుమారి.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4:-** మండలంలోని చౌడుపల్లి పంచాయతీ బయలు కించంగి గ్రామంలో శనివారం నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికను ఎన్నికల అధికారులు ఏకపక్షంగా నిర్వహించడాన్ని ఆ పంచాయతీ ప్రజా ప్రతినిధులు సహా ప్రజలంతా వ్యతిరేకిస్తున్నందున ఏకపక్షంగా నిర్వహించిన ఆ ఎన్నికను రద్దుచేసి మరలా ఎన్నిక నిర్వహించాలని చౌడుపల్లి పంచాయతీ సర్పంచ్ గేమ్మెల లలిత, ఎంపీటీసీ సభ్యురాలు ఎల్ మీనా కుమారి అన్నారు. శనివారం బయలు కించంగి గ్రామంలో నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికల అధికారి సిహెచ్ చంద్రరావు, పంచాయతీ కార్యదర్శి విజయశాంతి లు ఏకపక్షంగా నిర్వహించినందున ఆ ఎన్నికను రద్దుచేసి తిరిగి ఎన్నిక నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు వినతి పూర్వకంగా కోరడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఈ ఎన్నికపై పునరాలోచన చేసి ప్రజాభీష్టం మేరకు తిరిగి ఎన్నికను పునర్ నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎంపీడీవో క వినతి పత్రం సమర్పించిన వారిలో వైకాపా నాయకులు సింహాచలం, గంగన్న పడాల్, లోచల రాజారావు అరడ గంగన్న దొర, పసుపులేటి మచ్చలింగం, రాజేష్, కిల్లో చైతు, వంతల రామారావు, జి గణపతి, శ్రీను, బాబురావు, వంతల దాసు, ధనుర్ జై తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ బోయిన కుమారి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ పంచాయతీ మొండి కోట గ్రామంలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న 300 మీటర్లు, పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న 70 మీటర్ల సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ అడప ప్రియాంక ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోహర్, వార్డు సభ్యులు కోర్ర బుజ్జి బాబు, వంతల రాజారావు, కందుల లక్ష్మణరావు, కూటమి నాయకులు మాతే కామరాజు, అడపా సత్తిబాబు, బోయిన రామారావు, కొండేముల గోవింద్, వంతల లక్ష్మయ్య, మరియు గబులంగి సత్తిబాబు, బోయిన వెంకట్, గబులంగి హరిబాబు, మహిళా పోలీస్ చిన్ని, గ్రామస్తులు సిదేరి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం





డొక్కా సీతమ్మ యొక్క ఔన్నత్యాన్ని వివరించిన డాక్టర్ వంపూరు గంగులయ్య

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన దినేష్ కుమార్. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... డొక్కా సీతమ్మ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఒక ఆదర్శవంతమైన మహిళ సమాజానికి ఏ రకంగా ఉపయోగపడగలదో తన సామాజిక స్పృహ ఏమిటో నిరూపించుకుంటూ లంక గ్రామాలకు సంబంధించిన ప్రజలు వరదలు విపత్తులు కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదురుకునే సమయంలో అటువంటి వాళ్లకు అన్నం పెట్టి ఆదుకొని, నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచిన డొక్కా సీతమ్మ గారి యొక్క పేరుతో జనసేన పార్టీ అనేక సందర్భాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాన శిబిరాలు, సేవ కార్యక్రమాలు నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే,అని అన్నారు.. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలకు పార్టీ నాయకుల పేర్లు పెట్టుకుండా సామాజిక శృహ కలిగిన వ్యక్తులు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల పేర్లు, రూపకల్పన చేస్తున్న తరుణంలో అందులో భాగంగా డొక్కా సీతమ్మ యొక్క పేరును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపాదించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించడం తద్వారా జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థులకు మధ్యన భోజన పథకం పెట్టీ స్వచ్ఛమైన భోజనం అందిస్తూ, ఉన్నతమైన మంచి విద్యను అభ్యసిస్తూ, భవిష్యత్తులో వాళ్లకు మంచి భవిష్యత్తును అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అదర్శమైనటువంటిది అన్నారు.నేటి తరం విద్యార్థిని విద్యార్థులు డొక్కా సీతమ్మ గారి ఆశయాలకు, ఆచరించి ఆమె యొక్క స్ఫూర్తితో నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, డొక్కా సీతమ్మ అపర అన్నపూర్ణమ్మ అని,ఆపదలో అమ్మలా వచ్చావు అని కాకుండా అమ్మే దిగి వచ్చి అన్నం పెట్టే దేవత, కడుపుచేత పట్టుకొని నడిచే ప్రతి అడుగుకి బలాన్ని నింపే దైవం, అన్ని దానాల్లో అన్నదానం గొప్పది అంటారు..నేడు జరుగుతున్న ప్రతి అన్నదానానికి నీ నామమే తొలి వాచకం అమ్మ.అని ఇలాంటి ఆదర్శమూర్తులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులతో కలిసి భోజనం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏస్.శ్రీనివాస్ రావు, డీఈవో బ్రహ్మాజీ, ,డి.ఐఈఓ పి.అప్పలరాజు,కళాశాల సిబ్బంది మరియు పాడేరు మండల ఎం.పి.పి.రత్నకుమారి,జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా.నాగరాజు, విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి.పద్మ,అధికార ప్రతినిధి బొనుకుల.దివ్యలత, అరకు పార్లమెంట్ ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్ కొర్ర.కమల్ హాసన్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్ అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి.నగేష్, హుకుంపేట మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పాడాల్, సుర్ల.సుమన్, మజ్జి సంతోష్,పూజారి.శివ, డి.వెంకట రమణ, లగిసిపల్లి సర్పంచ్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ అప్పన్న స్వామి అప్పన్న ఆలయంలో పగల్పత్ సేవ



తిరువీధిలో ఊరేగుతున్న స్వామివారు



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం స్వామికి పగల్పత్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధనలు పూర్తిచేసి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవే రులతో సర్వాభరణాలతో శోభాయ మానంగా అలంకరించి బంగారు తొళ్ళక్కియాన్లో అధిష్ఠింపజేశారు. షోడశోపచారాలు సమ ర్పించిన తరువాత ఆస్థాన విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బేడామండప తిరువీధి ఉత్సవాన్ని జరిపారు. మార్గంలో దిక్పాలకులకు పూజలు చేశారు. భక్తుల హరినామస్మరణతో ఆలయం మార్మోగింది. తరువాత ఆస్థానమండపంలో ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను అధిష్ఠింపజేసి స్థానాచార్యులు టి పి రాజగోపాల్ సారథ్యంలో అధ్యాపకులు నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ చేశారు.





# ధనుర్మాసం సందర్భంగా.. శ్రీ స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహోత్సవం





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో ధనుర్మాసం సందర్భంగా. తెల్లవారుజామున స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహోత్సవం ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో బేడా మండపములో అమ్మవారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

# కొండవాలు రక్షణ కూడా పనులు పరిశీలించిన..





కార్పొరేటర్ బొమ్మిడి రమణ, డి ఈ ప్రవీణ్

**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 4 :** జీవీఎంసీ 90వ వార్డ్ కొండవాలు ప్రాంతమైన లక్ష్మీ నగర్ ఫ్ బ్లాక్ నందు అమ్మవారి పదాలు ఎగువ ప్రాంతంలో రక్షణ గోడలు నిమిత్తం జరుగుతున్న రాడ్ బెండింగ్ పనులను జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ డిఈ ప్రవీణ్ తో కలిసి 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ పరిశీలించారు. అనంతరం సుసర్ల కాలనీ శ్రీ పార్వతీ చంద్రమౌళీశ్వర ఆలయం నుండి పేస్టరీ చెఫ్ వైపు గల ఆర్ సి సి డ్రైన్ ల కొరకు రూ.19.93 లక్షల జీవీఎంసీ అభివృద్ధి నిధులతో చేపడుతున్న పనులను జీవీఎంసీ యు జి డి విభాగం డి ఈ వర ప్రసాద్ తో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ వర్క్స్ ఏఈ వెంకట లక్ష్మీ, వర్క్ ఇన్స్పెక్టర్లు రామ కృష్ణ, శ్రీనివాస్, ఏమినీటిఎస్ కార్యదర్శులు రామ దేవి, సోఫియా, కార్మిజ్జి జ్యోతి, యలమంచిలి కిషోర్, పోతల సతీష్, తిరుమరెడ్డి హరి, బొత్సా రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన నాగేంద్ర

కేజీహెచ్ ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి యువకుని రామర్శించిన: ఎమ్మెల్యే వంశీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 4:**9 జైలు రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన 29వ వార్డుకు చెందిన ఉరుకుటి నాగేంద్ర. ప్రమాద విషయం తెలిసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేజీహెచ్ కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానందను ను కలసి వెళ్లి పరామర్శించారు.మెరుగైన చికిత్స అందజేయాలని సంబంధిత డాక్టర్లు కు తెలియపరిచారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్నారు.

# అసంపూర్తి పాఠశాల భవనం నిర్మించాలంటూ ఎంపీపీకి వినతి



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ జనవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో మొండిగెడ్డ పంచాయితీ మొండికోట గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనం పూర్తి చేయాలంటూ గ్రామస్తులు ఎంపీపీ బోయిన కుమారికి వినతి పత్రం అందించారు.నాడు నేడు నిధులతో ప్రారంభమైన పాఠశాల భవనం అరకొరగా నిర్మించి అసంపూర్తిగా వదిలేయడంతో విద్యార్థుల విద్య బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి పాఠశాల సమస్యను తెలుపుతానని పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ బోయిన కుమారి సానుకూలంగా స్పందించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి..

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 4 :** విశాఖకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. ముఖ్యమంత్రితో సెల్ఫీ దిగారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలి





- హెూంమంత్రి వంగలపూడి అనిత
- సబ్బవరం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన హెూం మంత్రి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ సబ్బవరం జనవరి 4:**గంజాయి సరఫరా, రవాణా విక్రయాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని హెూం మంత్రి వంగలపూడి అనిత పోలీసులను ఆదేశించారు. ఆమె శనివారం సబ్బవరం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రౌడీ షీటర్ల గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల పని తీరు,నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం సీసీ కెమెరాల ఏర్పాటు జరిగిందా లేదా పరిశీలించారు. రహదారి ప్రమాదాలు,మహిళల రక్షణపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లో సౌకర్యాలపై ఆరాతీశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ,సబ్బవరం సీఐ రమణ పాల్గొన్నారు.

## ఐదోవ రోజు కొనసాగుతున్న పోలీసుల దేహధారుడ్య పరీక్షలు







**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 4 :** విశాఖలో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం నందు 5 వ రోజు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య (పిఎంటి, పీఈటి ) పరీక్షలు.-జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ పరిశీలించారు. ఈ రోజు మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు(ఏపీ ఎస్ఎల్ ఆర్బి)పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నంలో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం 5 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పారదర్శకంగా దేహధారుడ్య పరీక్షల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు అనగా తెల్లవారు ఝాము నుండి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన పోలీస్ రిక్రూట్మెంట్ 5 వరోజు కొనసాగుతుంది. జనవరి 4 న నిర్వహించిన 5 వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 718 మంది మహిళా అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 307 మహిళా అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారు. తదుపరి పరీక్షకు 186 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాధించారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత... బయోమెట్రిక్ తీసుకున్నారు.

తదనంతరం పి.ఎం.టి., పి.ఈ.టి. పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు ,ఎస్పీ ఎల్. మన్మధరావ బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి. సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 4 :** విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం క్రింద ఈరోజు నుండి జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులకు

ప్రభుత్వ విప్, పశ్చిమ శాసనసభ్యులు కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులతోపాటు గణబాబు కూడా భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, మరియు టీడీపీ వార్డ్ నాయకులు నరిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, స్కూల్ హెడ్ మాస్టర్ ప్రసాద్, మజ్జురి శ్రీను, కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖలో ఘన స్వాగతం

పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 04. :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి విశాఖపట్టణం ఎయిర్ పోర్టులో రాష్ట్ర మం త్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. నావికాదళ విన్యాసాల్లో పాల్గొనే నిమిత్తం శనివారం మధ్యాహ్నం ప్రత్యేక విమానం ద్వారా విశాఖపట్నం అంతర్జా తీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్స్ వ చ్చారు. ఈ క్రమంలో ఈస్టర్న్ నేవల్ కమాండ్, ఫ్లాగ్ ఆఫీసర్ కమ్మాండ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు(గణబాబు), విప్ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస రావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారా యణ, ఏ.పి. కొ-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గోవర్స్ ఫెడరేషను చైర్మన్ గండిబాబ్జి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీ.వీ.ఎంసీ కమిషన ర్ పి. సంపత్ కుమార్, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, ఆర్డీవో పి. శ్రీలేఖ, మాజీ శాసనసభ్యులు దాడి వీరభద్రరావు, రత్నాకర్ ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. విమా నాశ్రయం బయట కార్యకర్తలను కలుసుకొని, వారి నుంచి ముఖ్యమంత్రి వినతులు స్వీకరిం చారు. అనంతరం నేవీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు కాన్వాయ్ ద్వారా బయలుదేరి వెళ్లారు.









# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కార్యక్రమం ప్రారంభం











250,251,1252,253,254

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ హెూంమంత్రి అనిత**

**సబ్బవరం, పెన్ పవర్, జనవరి 4 :** పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం, సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత వీరితోపాటు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అంటే ఎంతో కొంత చిన్న చూపు ఉంటుంది ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలను రూపొందించే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని సబ్బవరం మండలం జూనియర్ కాలేజ్ లో చిన్న చిన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించి, పిల్లలకు భోజనాన్ని వడ్డించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ గొర్లి రామునాయుడు, స్థానిక మండలం ఎంపీపీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మురళీధర్, మండలం ప్రజా పరిషత్ ఆఫీసర్ పద్మజా, మండల రెవెన్యూ ఆఫీసర్ చిన్ని కృష్ణ, స్థానిక పార్టీ నాయకులు పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి






**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 04:**రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కేజే ప్రకాష్ బాబు కోరారు. ఆయన ఆధ్వర్యంలో మండలంలోని జొన్నాడ గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సును అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామమంతటా పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, ప్రజలందరూ వీటిని ఉపయోగించుకొని వారి రెవెన్యూ సమస్యలను పరిష్కరిం చుకోవాలన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా చేసేందుకే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది వివిధ సేవలందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), చింతలపూడి శ్రీనివాస్, గొలుగూరి చంద్రారెడ్డి రెవెన్యూ, సచివాలయం సిబ్బంది,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.రి

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల, రూడా చైర్మెన్ బొడ్డు





**సీతానగరం, పెన్ పవర్, జనవరి:4 :** సీతానగరం మండలంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శిబొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్.రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఇప్పటివరకు పదో తరగతి వరకు నిర్వహించే వారిని ఈరోజు నుండి జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఈ భోజన పథకం వర్తిస్తుందని దీనికి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానగుణం గల వ్యక్తుల పేర్లు ఏదైనా మంచి పథకాలకు పేర్లు పెట్టినట్లయితే వారిలోని మంచితనం మీరందరూ కూడా గ్రహించి రేపు పెద్దయిన తర్వాత మీరు కూడా దయ, కరుణ గుణాలతో పదిమందికి సహాయం చేస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని డొక్కా సీతమ్మ బ్రిటిష్ పాలకుల కాలంలో రాజోలు గన్నవరం గోదావరి తీర ప్రాంతంలో పడవలపై ప్రయాణించే వారికి భోజనం వసతి కల్పించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అటువంటి డొక్కా సీతమ్మ పేరు ఇప్పటినుండి మధ్యాహ్న భోజన పథకం కి నామకరణం చేయడం జరిగిందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పేరులు తప్ప ఎవరి పేర్లు పథకాలకు పెట్టడం చేతకాలేదని ఆయన ఎద్దేవా చేశారు. మీరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు,

# స్పీకర్ అయ్యన్న పాత్రుడికి నూతన సంవత్సర..

**శుభాకాంక్షలు తెలిపిన మీడియా ఫెడరేషన్ సభ్యులు**



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 4 :** స్పీకర్ అయ్యన్న పాత్రుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ సభ్యులు. జర్నలిస్టుల ఇన్సూరెన్స్ కోసం రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు ఎం.లత చర్చించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు ఎం.లత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతుందని, అయ్యన్న పాత్రుడికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం వివరించారని తెలిపారు. ప్రధాన సమస్య జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో ప్రమాదవశాత్తు జర్నలిస్టులకి ఏమైనా జరిగితే కుటుంబం రోడ్డున పడిపోతుందని. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జర్నలిస్టులకు న్యాయం జరిగే చూడాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి టిడిపి ప్రభుత్వం జర్నలిస్టు ఎప్పుడు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని. జర్నలిస్టులు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించాలని, ఆయన తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు చక్రవర్తి, మహిళా విభాగ అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

# వేపగుంట రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్లు







**వేపగుంట, పెన్ పవర్, జనవరి 4 :** రెవెన్యూ సదస్సులో కార్పొరేటర్లు ముమ్మన దేముడు, బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు కార్యక్రమం డిప్యూటీ కలెక్టర్ సీతారామ్ కి పర్యవేక్షణలో జరిగింది, ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మరియు 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అనేక సమస్యల వినతి పత్రాలు రెవెన్యూ సదస్సులో అధికారులు సేకరించారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న నివాసితులు పాత ఇల్లు మరమ్మతులు చేసుకోవాలన్న, కొత్తగా నిర్మించుకోవాలన్నా, లేదా ఇంటి పన్ను పుస్తకంపై పేరు మార్చాలన్న, ఇక్కడ గత పాలకులు పట్టాలు ఇచ్చి, హౌసింగ్ ద్వారా కోలనీ నిర్మాణాలు అయి ఎప్పటి నుంచో నివాసం ఉంటున్నారు. గతంలో ఎవరు పేరుమీద ఇంటి పన్ను వేసినారో అవే పేర్లతో ఇప్పటికీ ఇంటి పన్నులు ఉన్నవని, ఆ ఇంటి పన్నుపై పేరు మారాలంటే జీవీఎంసీ అధికారులు.రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ అడుగుతున్నారు, కావున గతంలో ఇచ్చిన కోలనీ ఇల్లులకు రిజిస్ట్రేషన్ పరం అయ్యేలా చేయాలని, ఇటు దేవస్థానం సమస్యలు గానీ,ఉడా సమస్యలు గానీ,పరిష్కారం అయ్యేలా చూడాలని డిప్యూటీ కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి రెవెన్యూ సిబ్బంది, సింహాచలం దేవస్థానం సిబ్బంది, ఉడా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ బుకింగ్ ద్వారా..



**శ్రీస్వామి వారి ఉత్తరద్వార దర్శనం**

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీస్వామివారి ఉత్తరద్వార దర్శనం టిక్కెట్లు తెల్లవారు ఝామున శ్రీస్వామి వారి ఉత్తర ద్వార దర్శనము కొరకు విచ్చేయు భక్తులకు రూ.500/- లు ప్రత్యేక దర్శనం టిక్కెట్లను దేవస్థానం వారు అడ్వాన్స్ బుకింగ్ ద్వారా విక్రయించుటకు నిర్ణయించినది. ఉత్తర ద్వార దర్శనం కొరకు నిర్దేసించబడిన రూ.500/- ల ప్రత్యేక టిక్కెట్లు తేది.06.01.2025 నుండి తేది.09.01.2025 వరకు ఉదయం గం..9.00 ల నుండి సాయంత్రం గం..5.00 ల వరకు కొండపై టిక్కెట్టు కౌంటరు (పాత పి.ఆర్.ఒ ఆఫీస్) నందు విక్రయించబడును. మరియు ఈ %ఝఝ.ఖజ్ఞాృవఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% అను వెబ్ సైట్ నందు కూడా రూ..500/-ల ప్రత్యేక టిక్కెట్లు లభించును. కావున భక్తులు సదరు అవకాశమును సద్వినియోగం చేసుకోనవలసినదిగా తెలియజేస్తూ శ్రీస్వామి వారిని దర్శించి తరించవలసినదిగా కోరడమైనది. కావున పైన తెలియబరచిన వివరముల ప్రకారం సదరు విషయములు మీ యొక్క ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా భక్తులందరకు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

# జస్ప్రీత్ బుమ్రా గాయం గురించి ప్రసిద్ధ్ కృష్ణ ఏమన్నాడంటే...!

**సిడ్నీ వేదికగా ఆసీస్, భారత్ ఐదో టెస్టు**

**గాయం కారణంగా మ్యాచ్ మధ్యల్లో మైదానం వీడిన బుమ్రా**

**బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలిపిన ప్రసిద్ధ్ కృష్ణ**

**స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మరింత స్పష్టత వస్తుందని వెల్లడి**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టు రెండో రోజు మధ్యలోనే భారత జట్టు తాత్కాలిక కెప్టెన్ బుమ్రా మైదానం వీడిన విషయం తెలిసిందే. 31వ ఓవర్ ముగిసిన తర్వాత గాయం కారణంగా అకస్మాత్తుగా మైదానం వీడాడు. రెండో రోజు మొదటి సెషన్‌లో కీలకమైన మార్నస్ లబుషేన్‌ను పెవిలియన్‌కు పంపించిన బుమ్రా... రెండో సెషన్ మధ్యలోనే గ్రౌండ్ నుంచి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం వైద్య బృందంతో కలిసి స్కానింగ్ కోసం ఆసుపత్రికి వెళ్లాడు. దీంతో భారత అభిమానులు ఆందోళనకు గురయ్యారు. తీవ్ర గాయం కావడం వల్లే మైదానం వీడాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు బుమ్రాకు అయిన గాయం ఏంటి? అనే దానిపై మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తాజాగా అప్‌డేట్ ఇచ్చాడు. "బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలిపాడు. స్కానింగ్ కోసం ఆసుపత్రికి వెళ్లాడని, వైద్య బృందం అతడిని పర్యవేక్షిస్తోందని చెప్పాడు. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మరింత స్పష్టత వస్తుంది" అని చెప్పుకొచ్చాడు. "జస్ప్రీత్ బుమ్రాను సిడ్నీలోని సెంటెనియల్ పార్క్ ప్రాంతంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతడు వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం స్కానింగ్ చేస్తున్నారు. సాయంత్రంలోగా రిపోర్ట్స్ వస్తాయి. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి బుమ్రా సిద్ధంగా ఉన్నాడు. అయితే, బౌలింగ్ చేయాలా వద్దా అనేది ఆదివారం అతని పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది" అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# చాహల్- ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అతని భార్య ధనశ్రీ వర్మ విడిపోతున్నారనే వార్తలు కొంతకాలంగా చక్కర్లు కొడుతున్నాయి. వీరు విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు తెగ హల్ చల్ చేశాయి. ఇది ఎంతవరకు వాస్తవం అనే విషయం అధికారికంగా తెలియదు. ఇదిలా ఉంటే వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం వైరల్ గా మారుతోంది. చాహల్ తన ఖాతా నుంచి ధనశ్రీ వర్మ ఫొటోలను డిలీట్ చేశాడు. దీంతో వీరిద్దరూ విడిపోతారనే వార్తలకు బలం చేకూరింది. చాహల్‌ను ధనశ్రీ ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసినప్పటికీ అతడితో ఉన్న ఫొటోలను మాత్రం డిలీట్ చేయలేదు. వస్తున్న సమాచార ప్రకారం చాహల్, ధనశ్రీ త్వరలో విడిపోతారని.. అయితే కచ్చితమైన కారణాలు తెలియదని సంబంధింత వర్గాలు వెల్లడించాయి. 2020లో చాహల్, ధనశ్రీ వివాహం చేసుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. త్వరలో ఎలాంటి ట్విస్ట్ ఇస్తుందో చూడాలి. ప్రస్తుతం చాహల్ భారత జట్టులో స్థానం కోసం పోరాడుతున్నాడు. ఇటీవలే ఐపీఎల్ మెగా ఆక్షన్ లో చాహల్ ను పంజాబ్ కింగ్స్ రూ. 18 కోట్ల రూపాయాల భారీ ధరకు దక్కించుకుంది. ప్రస్తుతం చాహల్ కు భారత జట్టులో చోటు దక్కడం కష్టంగానే కనిపిస్తుంది. టీ20 వరల్డ్ కప్ 2024 స్క్వాడ్ లో స్థానం దక్కినా అతనికి ఆడే అవకాశం రాలేదు. ఆ తర్వాత సెలక్టర్లు చాహల్ పూర్తిగా పక్కన పెట్టేశారు. భవిష్యత్ లోనూ చాహల్ భారత జట్టులోకి రావడం కష్టంగానే కనిపిస్తుంది. అతని వయసు 34 ఏళ్ళు కావడం దీనికి ప్రధాన కారణం. 34 ఏళ్ల చాహల్ ఇప్పటివరకు భారత్ తరఫున 72 వన్డేలు, 80 టీ20లు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 217 వికెట్లు పడగొట్టాడు.

# ఔటయ్యాక సిడ్నీలో కోహ్లీకి స్టాండింగ్ ఒవేషన్.. కారణమేంటంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విఫలమవుతున్న సంగతి తెలిసిందే. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో సెంచరీ మినహాయిస్తే మిగిలిన ఇన్నింగ్స్ ల్లో విఫలమయ్యాడు. దీంతో కోహ్లీపై దిగ్గజాలు విమర్శలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సిడ్నీ వేదికగా జరుగుతున్న చివరి టెస్టులోనూ కోహ్లీ రెండు ఇన్నింగ్స్ ల్లో సింగిల్ డిజిట్ కే పెవిలియన్ చేరాడు. చివరిదైన ఐదో టెస్టు రెండో రోజు ఆటలో భాగంగా శనివారం (జనవరి 4) కోహ్లీ 6 పరుగులకే కింగ్ ఔటయ్యాడు. కోహ్లీ ఔట్ అయ్యి డగౌట్ కి వెళ్తున్న సమయంలో అతనికి ఆస్ట్రేలియా అభిమానులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. అభిమానులు కోహ్లీకి స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వడంలో కారణం లేకపోలేదు. ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లీ దాదాపు చివరి టెస్ట్ ఇన్నింగ్స్ ఆడేశాడు. ఎందుకంటే భారత్ 2028 లో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అప్పటిలోపు కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మరో నాలుగేళ్లపాటు విరాట్ టెస్టుల్లో కొనసాగడం దాదాపు అసాధ్యం. ఈ కారణంగానే అతనికి సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో స్టాండింగ్ ఒవేషన్ దక్కింది. టెస్టుల్లో కోహ్లీకి ఆస్ట్రేలియాపై అద్భుతమైన రికార్డ్ ఉంది. 2014-15 ఆసీస్ పర్యటనలో ఏకంగా నాలుగు సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియాలో అతని ఫ్యాన్ బేస్ కూడా ఓ రేంజ్ లో ఉంది. బోర్డర్ గవాస్కర్ సిరీస్ కు ముందు ఆస్ట్రేలియా మీడియా విరాట్ కోహ్లీని తెగ హైలెట్ చేసింది. అక్కడ వార్తా పత్రికలపై కోహ్లీని పొగడ్తలతో ముంచేసింది. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో ప్రముఖ న్యూస్ పేపర్ 'ది డైలీ టెలిగ్రాఫ్'లో కోహ్లీ ఫొటోను ఫ్రంట్ కవర్ పేజీపై ప్రచురించింది. ఈ మ్యాగజిన్ లో కోహ్లీ క్రికెట్ లో సాధించిన ఘనతలు గురించి రాసుకొచ్చింది. కోహ్లీ సాధించిన రికార్డుల గురించి ఈ మ్యాగజిన్ లో రాయడం విశేషం.

# శ్రీలీల.. అక్కడ బిగ్గెస్ట్ ఎంట్రీ ఇస్తోందిగా

యంగ్ బ్యూటీ శ్రీలీల.. వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. కన్నడ చిత్రంతో తెరంగేట్రం చేసిన అమ్మడు.. పెళ్లి సంద%ణ% సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. ఏ ముహూర్తాన తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిందో కానీ.. వెంటనే స్టార్ హీరోల సరసన ఛాన్స్ లు సొంతం చేసుకుని లక్కీ గర్ల్ గా మారిపోయిందనే చెప్పాలి.మాస్ మహారాజా రవితేజ ధమాకా, నటసింహం బాలకృష్ణ భగవంత్ కేసరితో మంచి హిట్స్ అందుకున్న తర్వాత ఆమె నటించిన వరుస సినిమాలు నిరాశపరిచాయి. ఆ తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న అమ్మడు.. ఇప్పుడు మళ్లీ వరుసగా సినిమాలతో బిజీగా మారింది. గత సినిమాల ఫలితం ఎలా ఉన్నా.. శ్రీలీలను తీసుకోవడానికి మేకర్స్ తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని చెప్పాలి.రీసెంట్ గా పుష్ప-2 ది రూల్ మూవీలో అల్లు అర్జున్ సరసన కిస్సిక్ సాంగ్ లో చిందులేసిన శ్రీలీల.. ఓ రేంజ్ లో ప్రశంసలు అందుకుంది. గ్లామర్ స్టెప్పులేసి ప్రేక్షకులను, కుర్రాళ్లను విపరీతంగా ఆకట్టుకుందనే చెప్పాలి. ఇప్పుడు తెలుగులో అక్కినేని బ్రదర్స్ నాగచైతన్య, అఖిల్ సినిమాల్లో నటిస్తున్న ఆమె చేతిలో పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ కూడా ఉంది. దాంతోపాటు హీరో శివ కార్తికేయన్ తో మూవీ చేస్తున్న శ్రీలీల.. త్వరలో కోలీవుడ్ లోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ సుధ కొంగర తెరకెక్కిస్తున్న మూవీలో ఆమె నటిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ గురించి ఎప్పటి నుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే.ఆ మధ్య రానా టాక్ షోకు వచ్చినప్పుడు బాలీవుడ్ ఎంట్రీ కోసం ఇన్ డైరెక్ట్ గా క్లారిటీ ఇచ్చింది శ్రీలీల. అయితే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ తో ఆమె బీటౌన్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్టు ఇప్పుడు జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే వరుస హిట్స్ అందుకుని కార్తీక్ ఆర్యన్ దూసుకుపోతున్న విషయం తెలిసిందే.ఇప్పుడు ఆయన హీరోగా తు మేరీ మై తేరా.. మై తేరా తు మేరీ మూవీ అనౌన్స్మెంట్ వచ్చింది. బాలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సమీర్ విద్వాన్స్ తెరకెక్కిస్తున్నారు. ఆ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయనున్నారని సమాచారం. మొత్తానికి యంగ్ బ్యూటీ.. బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుందని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.





## స్పాట్‌లైట్‌ని దొంగిలించిన నికితా శర్మ షాట్స్

## సంజీదా షేక్ ఈ దుస్తులలో శాశ్వతమైన ముద్ర వేసింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com